


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

వరంగల్ | 26-05-2026 మంగళవారం | సంపుటి : 11 | సంచిక : 338 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on




ఆర్టీవో కార్యాలయాల్లో

## ఎసిబి ఎటాక్

హైదరాబాద్ నగరంలోని పలు

ఆర్టీవో కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

8 మంది అధికారులతో కూడిన

బృందాలు ఏకకాలంలో తనిఖీలు




**హైదరాబాద్, మే 27 (ఎఎంఎస్) :** నగరంలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక సోదాలు చేశారు. మేడ్చల్ ఆర్టీవో కార్యాలయం, నాగోల్ ఆర్టీవో కార్యాలయాలతో పాటు కొండాపూర్ ఆర్టీవో కార్యాలయంలో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయి. 8 మంది అధికారులతో కూడిన బృందాలు ఏకకాలంలో కార్యాలయాలను తనిఖీ చేస్తున్నాయి. ఆర్టీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. పెండింగ్ ఫైళ్లు, వాహనాల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియపై అధికారులు ఆరా తీస్తున్నారు. అలాగే ఆర్టీఏ ఏజెంట్లు, డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులను కూడా విచారిస్తున్నారు. ఏజెంట్ల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర రిజిస్ట్రేషన్ పనులు అక్రమంగా జరుగుతున్నాయనే సమాచారంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

12 మంది తహసీల్దార్లకు

## స్థాన చలనం

తెలంగాణలో

ఎమ్మార్వోల బదిలీ

**హైదరాబాద్, మే 27 (ఎఎంఎస్) :** రాష్ట్రంలో భారీగా తహసీల్దార్లు (ఎమ్మార్వోలు) బదిలీ అయ్యారు. 12 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు జరిగాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆయన స్పష్టం చేశారు. నిర్మల్‌కి చెందిన ఏ. మోతీరాంను మంచిర్యాల డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. కరీంనగర్‌కి చెందిన బి. రాజేశ్వరికి పెద్దపల్లి డీఆర్వో బాధ్యతలు అప్పగించారు. పెద్దపల్లికి చెందిన కె.వై.ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్వోగా నియమించారు.




## త్వరలో పట్టాలెక్కనున్న పర్యావరణహిత హైడ్రోజన్ రైలు

భారత రైల్వే కీలక నిర్ణయం

1200 కిలోవాట్ల హైడ్రోజన్

ఇంజన్ సామర్థ్యంతో పనిచేస్తు

గరిష్టంగా గంటకు 75

కిలోమీటర్ల వేగంతో ప్రయాణం

2

# ఈసీకి సుప్రీం

ఎన్నికల సంఘం

అధికారానికి మద్దతిచ్చిన కోర్టు

అతిగా లేదా ఏకపక్షంగా లేదు

సర్ సాధారణ ఓటర్ల

జాబితా సవరణకు భిన్నమైనది

ఈ ప్రక్రియ చట్టబద్ధంగా

నిలబడగలదు అంటూ వ్యాఖ్య



# సై

## సర్‌పై ఈసీకి మద్దతు తెలిపిన అత్యున్నత న్యాయస్థానం

* ఈ ప్రక్రియ ఓటర్ల పట్ల అసమానంగా లేదా అన్యాయంగా ఉందా అని కూడా సుప్రీంకోర్టు పరిశీలించింది. ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు ఏకపక్షంగా గానీ, అతిగా గానీ లేవని ధర్మాసనం పేర్కొంది. అందువల్ల, సవాలు చేసిన ఈ ప్రక్రియ అనుపాత అవసరాలను తీరుస్తుందని మేం సంతృప్తి చెందాం," అని కోర్టు పేర్కొంది. తీర్పు ప్రకారం, సవరణ ప్రక్రియలో తీసుకున్న చర్యలకు, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను నిర్వహించాలనే లక్ష్యంతో 'సమంజసమైన సంబంధం' ఉంది. ఓటర్లను ఏకపక్షంగా మినహాయించకుండా నిరోధించడానికి తగినన్ని రక్షణ చర్యలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ తీర్పు, భవిష్యత్తులో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలపై ఎన్నికల సంఘం స్థానాన్ని బలోపేతం చేస్తుందని, రాబోయే కాలంలో ఇతర రాష్ట్రాల్లోని ఇలాంటి సవాళ్లను ప్రభావితం చేయవచ్చని భావిస్తున్నారు. ఈ చర్య ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, సంపూర్ణత, సమగ్రతను పునరుద్ధరించడం అనే చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ప్రయోజనంపై ఆధారపడి ఉందని కోర్టు పేర్కొంది.

**న్యూఢిల్లీ, మే 27 (వుదయం బ్యూరో) :** స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యానికి ఈ ప్రక్రియ మద్దతు ఇస్తుందని పేర్కొంటూ, ఓటర్ల జాబితాలపై ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక విస్తృత సవరణ (సర్) రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు బుధవారం సమర్థించింది. ఇటువంటి ప్రక్రియను నిర్వహించే అధికారం ఎన్నికల సంఘానికి ఉందా, ఈ ప్రక్రియ 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిందా అని పిటిషనర్లు వేసిన ప్రశ్నలకు కోర్టు స్పందించింది. ఎన్నికల సంఘం అధికారానికి మద్దతిచ్చిన కోర్టు ఎస్ఐఆర్ నోటిఫికేషన్ చుట్టూ ఉన్న వివాదాన్ని నాలుగు ప్రధాన ప్రశ్నలుగా కుదించినట్లు ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. వాటిలో, సవరణ ప్రక్రియను చేపట్టే అధికారం

మిగతా 2లో

కేరళ మాజీ సిఎం ఇంటిపై

## ఈడీ దాడులు

ఆర్థిక అవకతవకలపై కొనసాగుతున్న

దర్యాప్తులో భాగంగానే ఈ సోదాలు

ఏఎన్ఐకి తెలిపిన అధికారులు

సీఎంఆర్ఎల్ రూ. 1.72 కోట్లు

అక్రమంగా చెల్లించిందన్న ఆరోపణలు



మాజీ సీఎం ఇంటి ముందు ఈడీ అధికారుల వాహనంపై దాడి చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

**తిరువనంతపురం, మే 27 (వుదయం):** కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్లి మిటెడ్ (సిఎంఆర్ ఎల్) కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం కేరళ వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంతో సహా 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ దర్యాప్తులో ఆయన కుమార్తె టి. వీణకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి.

**పినరయి విజయన్ ఇంటిపై ఈడీ దాడులు**

కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్, వీణాకు చెందిన ఎక్సాలాజిక్సొ ల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలలో జరిగినట్లు అనుమానిస్తున్న ఆర్థిక అవకతవకలపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగానే ఈ సోదాలు జరిగాయని అధికారులు ఏఎన్ఐకి తెలిపారు. ఆ సంస్థ ఎలాంటి సేవలు అందించనప్పటికీ, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్‌కు

మిగతా 2లో

# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

### జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయి

పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములు

సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ

ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా

మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం'' అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## గాంధీభవన్‌లో నేతల వాగ్వాదం

మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పక్కన

కూర్చోవడంపై కాంగ్రెస్ నాయకుల మధ్య రగడ

ఇద్దరు నేతలు ఒకరి చొక్కాలు

ఒకరు పట్టుకునే స్థాయికి చేరిన గొడవ

2

# అకాల వర్షాలతో తెలంగాణ సర్కార్ అలర్ట్

కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి

తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి

రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

అత్యవసర పరిస్థితుల్లో అధికారులు స్పందించాలి

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు



**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

డీపీఆర్‌లను కేంద్రం

## ఆమోదించాలి

నగరవాసుల విజ్ఞప్తి

మెట్రో సెకెండ్ ఫేజ్ కోసం

పెరుగుతున్న డిమాండ్

పూర్తికానున్న మొదటి దశ

ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియ



2

# ఎపి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం

కేడర్‌ను గౌరవంగా చూసుకోవాలి

కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నాం

యువతకు గొడ్డలి వేటు కాదు, ఉద్యోగాలు

ఆస్తుల భద్రత కోసం ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్

కోడ్‌తో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అమలు

మహానాడులో సీఎం చంద్రబాబు

**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం... ఐటీ నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్. నేరం జగన్ నైజం.. గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహానాడు వేదికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎపి సిఎం బుధవారం ఘాటైన విమర్శలు చేశారు. గత ఐదేళ్లు రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులే 'క్రూయల్ మెంటాలిటీ'కి ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ క్లీన్ చేశామని... డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఆస్తుల భద్రత కోసం ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్ కోడ్‌తో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ పరిణామాలు కూడా రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఇరాన్‌లో యుద్ధం జరిగిందని... ఏపీలో గ్యాస్ సమస్య వచ్చిందని ప్రస్తావించారు. ఆక్వా, అరటికి రేట్లు పడిపోయాయని చెప్పారు. సంక్షేమాన్ని అవకాశంగా మార్చి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నామని వివరించారు.





కేదార్‌నాథ్, నైనిటాల్

## కొండలు దగ్ధం

డెహ్రాడూన్, అల్మోరా అంతటా పొగ

కార్చిచ్చుతో ఉత్తరాఖండ్ అతలాకుతలం

**వుదయం డెస్క్, మే 27 :** ఉత్తరాఖండ్ రాష్ట్రం ఇటీవలి సంవత్సరాలలో అత్యంత తీవ్రమైన అటవీ అగ్నిప్రమాదాల కాలాన్ని ఎదుర్కొంటోంది. కేదార్‌నాథ్వ న్యప్రాణుల అభయారణ్యం, నైనిటాల్ కొండలు, డెహ్రాడూన్, అల్మోడాలోని అటవీ ప్రాంతాలకు మంటలు వ్యాపించడంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతుండగా, ఈ విపత్తును అదుపు చేయడానికి అటవీ శాఖ తీవ్రంగా శ్రమిస్తోంది.

మిగతా 2లో

దర్యాప్తు పేరుతో

# దుర్వినియోగం

ఈడీని అడ్డుపెట్టుకుని కేరళ మాజీ సీఎం పినరయి

విజయన్‌పై కేంద్రం వేధింపులకు పాల్పడుతోంది

ఈ కుట్రలకు వ్యతిరేకంగా రాజకీయంగా,

న్యాయపరంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తాం

వాయిదాల పద్ధతిలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ

సామాన్యులపై తీవ్ర భారాన్ని మోపుతున్నారు

దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది: సీపీఎం



**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, బీవీ రాఘవులు విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈడీని అడ్డుపెట్టుకుని కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌పై కేంద్రం వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తోంది. సీపీఎం సీనియర్ నేతలపై అవినీతి కేసులు లేనప్పటికీ దాడులు చేస్తోంది.

మిగతా 2లో

# ఈసీకి సుప్రీం సై

మొదటి పేజీ తరువాయి

భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) ఉందా, ఈ ప్రక్రియ చట్టబద్ధంగా సమర్థనీయమైనదా, అనుగుణంగా ఉందా, ఇది ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించిందా, ఓటర్ల జాబితాలను తయారుచేసేటప్పుడు ఎన్నికల సంఘం పౌరసత్వ సమస్యలను పరిశీలించవచ్చా అనేవి ఉన్నాయి. న్యాయస్థానం అన్ని ప్రధాన అంశాలపై ఎన్నికల సంఘానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ ప్రక్రియ చట్టబద్ధంగా నిలబడగలదని పేర్కొంది. ఎస్ఐఆర్ ప్రక్రియ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల రాజ్యాంగ బాధ్యత నుండి దృష్టి మరల్చదని, పైగా ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేస్తుందని ధర్మాసనం పేర్కొంది. సర్ ద్వారా సాధించాలనుకుంటున్న లక్ష్యానికి, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలనే రాజ్యాంగ లక్ష్యానికి ప్రత్యక్ష సంబంధం ఉందని మేము కూడా సంతృప్తిగా ఉన్నాము, అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ ప్రక్రియ ఓటర్ల పట్ల అసమానంగా లేదా అన్యాయంగా ఉందా అని కూడా సుప్రీంకోర్టు పరిశీలించింది. ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలు ఏకపక్షంగా గానీ, అతిగా గానీ లేవని ధర్మాసనం పేర్కొంది. అందువల్ల, సవాలు చేసిన ఈ ప్రక్రియ అనుపాత అవసరాలను తీరుస్తుందని మేం సంతృప్తి చెందాం," అని కోర్టు పేర్కొంది. తీర్పు ప్రకారం, సవరణ ప్రక్రియలో తీసుకున్న చర్యలకు, ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను నిర్వహించాలనే లక్ష్యంతో 'సమంజసమైన సంబంధం' ఉంది. ఓటర్లను ఏకపక్షంగా మినహాయించకుండా నిరోధించడానికి తగినన్ని రక్షణ చర్యలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ తీర్పు, భవిష్యత్తులో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలపై ఎన్నికల సంఘం స్థానాన్ని బలోపేతం చేస్తుందని, రాబోయే కాలంలో ఇతర రాష్ట్రాల్లోని ఇలాంటి సవాళ్లను ప్రభావితం చేయవచ్చని భావిస్తున్నారు. ఈ చర్య ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, సంపూర్ణత, సమగ్రతను పునరుద్ధరించడం అనే చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ప్రయోజనంపై ఆధారపడి ఉందని కోర్టు పేర్కొంది.

**సర్ సాధారణ ఓటర్ల జాబితా సవరణకు భిన్నమైనది**

సర్ అనేది సాధారణ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు భిన్నమైనది కాబట్టి, ఎన్నికల సంఘం తన చట్టబద్ధమైన అధికార పరిధిని దాటి వ్యవహరించలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్‌ను అమలు చేయడం ద్వారా ఈసీఐ తన చట్టబద్ధమైన అధికారాలను అతిక్రమించిందని చెప్పలేం. ఈ ప్రక్రియ సాధారణంగా నిర్వహించే దానికి భిన్నంగా ఉన్నందున, దీనిని అధికార పరిధికి మించినది (అల్ట్రా వైర్స్) అని కూడా చెప్పలేం అని ధర్మాసనం పేర్కొంది. అంతేకాకుండా, సర్ ప్రజా ప్రాతినిధ్య చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తుందన్న వాదనలను కూడా ధర్మాసనం తిరస్కరించింది. బీహార్‌లో జరిగిన సర్ ప్రక్రియను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో ఈ కేసు తలెత్తింది. సవరించిన ఓటర్ల జాబితా తర్వాత, ఆ ప్రక్రియలో ముసాయిదా జాబితా నుంచి 65 లక్షల పేర్లను తొలగించారు. ఈసీ ఈ చర్యను సమర్థించుకుంది. ఆధార్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులను పౌరసత్వ రుజువుగా పరిగణించవచ్చని పేర్కొంది. ఎస్ఐఆర్ నోటిఫికేషన్ల ప్రకారం, 2002 లేదా 2003 ఓటర్ల జాబితాలో పేర్లు లేని ఓటర్లు, ఆ జాబితాలో ఉన్న వారితో తమ వంశపారంపర్య సంబంధాన్ని నిరూపించుకోవాలి. ధృవీకరణ యంత్రాంగాన్ని రూపొందించడంలో ఈసీకి విచక్షణాధికారం ఉంటుందని, అయితే ఆ విచక్షణాధికారం అపరిమితం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ధృవీకరణలో ఉపయోగించే పత్రాలు, ఎన్నికల సమగ్రతను కాపాడాలనే లక్ష్యంతో హేతుబద్ధమైన సంబంధాన్ని కలిగి ఉండాలి.



# గవర్నర్ ను సమయం కోరిన సిద్ధరామయ్య

## కర్ణాటక నాయకత్వ మార్పు ఊహాగానాలు

**బెంగళూరు, మే 27 (వుదయం) :** రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు జరగనుందనే తీవ్రమైన ఊహాగానాల మధ్య, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను మే 28న అపాయింట్‌మెంట్ కోరారని సీఎంవో వర్గాలు బుధవారం తెలిపాయి. గురువారం సిద్ధరామయ్య రాజీనామా చేస్తే, ఆయన డిప్యూటీ డీకే శివకుమార్క ర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి అయ్యేందుకు మార్గం సుగమమవుతుందని ఊహాగానాలు జోరుగా సాగుతున్నాయి. అవును, ఆయన రేపు గవర్నర్‌ను కలవడానికి సమయం కోరారు, అని ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే ఒక ఉన్నత స్థాయి వ్యక్తి పీటీఐకి తెలిపారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, సిద్ధరామయ్య గెహ్లాట్‌కు తన రాజీనామాను సమర్పించే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలతో కూడిన కాంగ్రెస్అ ధినేతలు, సిద్ధరామయ్య, శివకుమార్‌లను విడివిడిగా కలవడంతో పాటు, వారితో చాలా గంటలపాటు చర్చలు జరిపారు. వచ్చే నెలలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. శివకుమార్ వర్గం 77 ఏళ్ల సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోందని, సంస్థాగత పదవిలో ఆయనకు చోటు కల్పించేందుకు ఒక ఫార్ములాను కూడా ప్రతిపాదించగా, ఆయన దానిని అంగీకరించలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును కూడా ఆఫర్ చేశారని వారు చెప్పారు. దక్షిణాది రాష్ట్రంలో నెలకొన్న నాయకత్వ సంక్షోభానికి మూల కారణం, 2023లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో చేసిన 'వాగ్దానంస అని శివకుమార్మ ద్దతుదారులు చెబుతున్నారు. ఆ వాగ్దానం ప్రకారం, మొదటి రెండున్నర సంవత్సరాలు సిద్ధరామయ్య పాలించి, ఆ తర్వాత మిగిలిన పదవీకాలాన్ని శివకుమార్‌కు అప్పగించాలి.

# బైజూ వ్యవస్థాపకుడు రవీంద్రన్‌కు ఆరు నెలల జైలు శిక్ష విధించిన సింగపూర్ కోర్టు

**వుదయం డెస్క్, మే 27 :** విఫలమైన భారతీయ ఎడ్-టెక్ దిగ్గజం బైజూస్ వ్యవస్థాపకుడికి సింగపూర్ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించిందని, ఈ విషయంతో పరిచయం ఉన్న వ్యక్తులను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ నివేదికను ప్రచురించింది. ఏప్రిల్ 2024 నుండి తన ఆస్తులకు సంబంధించిన పలు ఆదేశాలను ధిక్కరించినట్లు కోర్టు గుర్తించిన తర్వాత బైజూ రవీంద్రన్‌కు ఈ జైలు శిక్ష విధించింది. అధికారులకు లొంగిపోవాలని, 90,000 సింగపూర్ డాలర్ల ఖర్చులను చెల్లించాలని, సంబంధిత కంపెనీలో వాటాలు కలిగిన కార్పొరేట్ సంస్థ అయిన బీయార్ ఇన్వెస్ట్‌కో ప్రైవేట్ లిమిటెడ్‌లో తన చట్టబద్ధమైన యాజమాన్యాన్ని నిరూపించే పత్రాలను సమర్పించాలని రవీంద్రన్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, దీనిపై రవీంద్రన్ వెంటనే వ్యాఖ్యానించేందుకు నిరాకరించాడు. అతను ప్రస్తుతం సింగపూర్‌లో ఉన్నాడా లేదా మరెక్కడైనా ఉన్నాడా అనేది అస్పష్టంగానే ఉందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. సింగపూర్‌లో రవీంద్రన్‌పై ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కేసు బైజూస్ సంస్థ ఉద్యోగాలను తగ్గించి, సిబ్బందిని తొలగిస్తున్న సమయంలో, ఆ సంస్థ నిధుల సమీకరణ రౌండ్‌లో పాల్గొన్న సార్వభౌమ సంపద నిధి అయిన ఖతార్ఇ న్వెస్ట్‌మెంట్ అథారిటీకి చెందిన ఒక అనుబంధ సంస్థ, రవీంద్రన్‌పై సింగపూర్ కోర్టులో ఈ కేసును దాఖలు చేసింది. ఈ కేసులో ఖతార్ హోల్డింగ్స్త రఫున డ్రూ అండ్ నేపియర్ వాదించగా, బైజూస్ ఇన్వెస్ట్‌మెంట్స్ తరఫున ఫెర్వెంట్ ఛాంబర్స్ వాదించింది. బిలియనీర్ నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాల వరకు ఒకప్పుడు భారతదేశపు అత్యంత ప్రసిద్ధ స్టార్టప్ విజయగాథలలో ఒకటిగా నిలిచిన వ్యవస్థాపకుడి పతనంలో ఈ జైలు శిక్ష తాజా అధ్యాయంగా నిలుస్తుంది. రవీంద్రన్ తన విద్యా సాంకేతిక సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ (బైజూస్ గా ప్రసిద్ధి చెందింది) ను బహుళ-బిలియన్ డాలర్ల వ్యాపారంగా తీర్చిదిద్దారు. ఇది ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారుల నుండి మూలధనాన్ని ఆకర్షించి, ఆ క్రమంలో అతన్ని బిలియనీర్ గా మార్చింది. ఇప్పుడు అతను యునైటెడ్ స్టేట్స్ తో సహా పలు దేశాల్లోని పెట్టుబడిదారుల నుండి దావాలను ఎదుర్కొంటున్నారు. అక్కడ, విఫలమైన 1.2 బిలియన్ డాలర్ల రుణం నుండి వచ్చిన నష్టాలను తిరిగి రాబట్టుకోవడానికి రుణదాతలు పోరాడుతున్నారు. ఒకేసారి పలు దిశల నుండి రవీంద్రన్‌ను చుట్టుముడుతున్న ఈ న్యాయపరమైన పరిస్థితికి సింగపూర్ శిక్ష మరింత తీవ్రతను జోడించింది.

# నాయకత్వంతో విభేదాలతో అన్ని పార్టీ పదవులకు రాజీనామా చేసిన టిఎంసి ఎంపి

**వుదయం డెస్క్, మే 27 :** కాకోలి ఘోష్ దస్తిదార్ బుధవారం ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్‌లోని అన్ని సంస్థాగత పదవులకు రాజీనామా చేశారు. తన నిర్ణయం వెనుక తీవ్రమైన మానసిక సంఘర్షణ, సుదీర్ఘ ఆలోచన ఉన్నాయని పేర్కొంటూ ఆమె తన రాజీనామాను సమర్పించారు. రాష్ట్ర తృణమూల్ అధ్యక్షుడు సుబ్రతా బక్షికి రాసిన లేఖలో, తాను పార్టీని వీడటం లేదని, బెంగాల్, దాని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఒక సాధారణ కార్యకర్తగా పార్టీతో అనుబంధం కొనసాగిస్తానని బరసత్ ఎంపీ స్పష్టం చేశారు.

**పార్టీ పనితీరుపై ఆందోళన వ్యక్తం చేసిన కాకోలి**

తన రాజీనామా లేఖలో, కాకోలి పార్టీ పనితీరుపై పలు ఆందోళనలను లేవనెత్తారు. గత దశాబ్ద కాలంగా పశ్చిమ బెంగాల్ రాజకీయాలను ప్రభావితం చేసిన వివాదాలను ప్రస్తావించారు. అత్యంత తీవ్రమైన ఆరోపణలలో, తన పదవీకాలంలో, పార్టీలోని మరో ప్రభావవంతమైన సభ్యుడు మహిళా కార్యకర్తల పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డారని, సీనియర్నా యకత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ దానిని ఆపలేకపోయారని లేదా తగిన విధంగా పరిష్కరించలేకపోయారని ఆమె పేర్కొన్నారు. ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్మ రణించిన ఘటనను కూడా ఆమె ప్రస్తావిస్తూ, ఆ సంఘటన, దానిని అణచివేసేందుకు జరిగిన ప్రయత్నాలు సమాజాన్ని తీవ్రంగా కలవరపరిచాయని, తనను నైతికంగా ప్రభావితం చేశాయని అన్నారు. పార్టీ ఎన్నికల వ్యూహం, సలహా బృందమైన ఐ-ప్యాక్ పాత్ర పెరగడాన్ని కకోలి మరింతగా విమర్శించారు. ఎన్నిక కాని, అప్రజాస్వామిక శక్తులు పార్టీ సంస్థాగత కార్యకలాపాలను ఎక్కువగా ప్రభావితం చేయడం ప్రారంభించాయని ఆమె ఆరోపించారు. సువెందు అధికారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరు పార్టీ నాయకత్వంలోని కొన్ని వర్గాలతో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ రాజీనామా జరిగింది. ఆ సమావేశం అనంతరం, తనకు చివరకు స్వేచ్ఛ లభించినట్లు కాకోలి తనతో చెప్పినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# త్వరలో పట్టాలెక్కనున్న పర్యావరణహిత హైడ్రోజెన్ రైలు

**వుదయం డెస్క్, మే 27 :** పర్యావరణహిత, సుస్థిర రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు భారత రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్తర రైల్వే పరిధిలోని జింద్-సోనిపట్ మార్గంలో 10 బోగీలు కలిగిన 'హైడ్రోజన్ఫ్యూ యల్ సెల్' ఆధారిత రైలుకు ఆమోదం తెలిపింది. ఈ రైలు త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ రైలు 1200 కిలోవాట్ల హైడ్రోజన్ ఇంజన్ సామర్థ్యంతో పనిచేస్తూ, గరిష్టంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. హైడ్రోజన్ ఇంధన సెల్ సాంకేతికత హైడ్రోజన్‌ను ఉపయోగించి ఒక రసాయన ప్రక్రియ ద్వారా విద్యుత్‌ను తయారు చేస్తుంది. దీనివల్ల సాంప్రదాయ డీజిల్ఇం జన్ల లాగా పొగ రాదు. కేవలం నీటి ఆవిరి మాత్రమే బయటకు వస్తుంది. అందువల్ల పర్యావరణాన్ని పాడుచేసే సాంప్రదాయ డీజిల్, బొగ్గు వంటి ఇంధనాలకు ఇది ఒక స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రయాణ సౌకర్యాన్ని అందించడంలో హైడ్రోజన్ ఆధారిత రైలు వ్యవస్థలు ప్రపంచవ్యాప్తంగా మంచి పరిష్కారంగా గుర్తింపు పొందుతున్నాయి. ఈ సరికొత్త సాంకేతికతను వినియోగిస్తున్న జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి కొన్ని దేశాల సరసన ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ సాంకేతికత ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున ప్రపంచంలో చాలా తక్కువ దేశాలు మాత్రమే ప్రస్తుతం ఇలాంటి రైళ్లను నడుపుతున్నాయి లేదా పరీక్షిస్తున్నాయి. ఈ హైడ్రోజన్ రైలు ప్రయోగం కోసం హర్యానాలోని జింద్-సోనిపట్ మార్గాన్ని పైలట్ మార్గంగా ఎంపిక చేశారు. ఈ రైలుకు అవసరమైన హైడ్రోజన్ కోసం స్వదేశీ సాంకేతికతతో జింద్ వద్ద హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే కేంద్రాన్ని



ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో కంప్రెస్డ్ హైడ్రోజన్ వాయును నిల్వ చేయడానికి, పంపిణీ చేయడానికి అవసరమైన అధికారిక లైసెన్సును పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పీఈఎస్ఓ) మంజూరు చేసింది. రైలుకు ఇంధనం నింపే ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా, నమ్మకంగా. సురక్షితంగా సాగడం కోసం ఒక ప్రత్యేక హైడ్రోజన్ సంపీడన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. దీనికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని, అత్యవస విడిభాగాలను కూడా సిద్ధంగా ఉంచారు. ఒకవేళ ప్రధాన వ్యవస్థలో ఏదైనా సమస్య వస్తే వాడుకోవడానికి వీలుగా మరో కంప్రెసర్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రమాదాలను నివారించడం కోసం హైడ్రోజన్ తయారీ, నిల్వ, ఇంధనం నింపే కేంద్రాల వద్ద హైడ్రోజన్ లీక్ డిటెక్టర్లు (లీకేజీని కనిపెట్టేవి), ఫ్లేమ్ డిటెక్టర్లు (మంటలను గుర్తించేవి) వంటి రకరకాల భద్రతా సెన్సార్లను అమర్చారు. ఇవి సరిగా పనిచేయడం కోసం వీటిపై దుమ్ము పేరుకుపోకుండా ఎప్పటికప్పుడూ తనిఖీ చేస్తూ, శుభ్రం చేయనున్నారు. ఈ హైడ్రోజన్ రైలు, హైడ్రోజన్ ప్లాంటును ఎలా నడపాలి, ఎలా పర్యవేక్షించాలనే విషయాలపై ఆర్‌డీఎస్‌ఓ ఆమోదించిన అధికారిక నిర్వహణ పుస్తకాలను కూడా అందుబాటులో ఉంచారు. ఢిల్లీలోని శకూర్ బస్తీ వద్ద ఏర్పాటు చేయబోయే ప్రత్యేక నిర్వహణ కేంద్రం కోసం అవసరమైన భద్రతా నిబంధనలు, క్రమబద్ధమైన తనిఖీలు, ప్రామాణిక నిర్వహణ పద్ధతులను తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. రైల్వే శాఖ ఆమోదం ప్రకారం.. ఈ ప్రాజెక్టులో అత్యంత కఠినమైన భద్రతా, కార్యాచరణ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా హైడ్రోజన్ ఇంధనం నింపే వ్యవస్థను 24 గంటలూ నిరంతరం పర్యవేక్షిస్తారు. కీలకమైన పనుల కోసం ప్రత్యేక శిక్షణ పొందిన, ధ్రువీకరించిన సిబ్బందిని మాత్రమే నియమిస్తారు. క్రమబద్ధమైన తనిఖీలు, నిర్వహణ షెడ్యూళ్లను అమలు చేస్తారు. రైలు ప్రయాణం మొదలైన ప్రారంభ దశలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవడానికి, రైలు సజావుగా సాగడానికి శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులు కూడా రైలులోనే ప్రయాణిస్తారు. ఈ ప్రాజెక్టు సరికొత్త ఆవిష్కరణలు, ఇంధన పొదుపు, పర్యావరణ హిత రవాణా వ్యవస్థల పట్ల భారత రైల్వే నిబద్ధతను చాటిచెబుతోంది. భారత్ నిర్దేశించుకున్న స్వచ్ఛమైన ఇంధన లక్ష్యాలకు, బొగ్గు ఉద్గారాలను పూర్తిగా తగ్గించాలనే జాతీయ ఆశయాలకు ఈ ప్రాజెక్టు ఎంతో మద్దతుగా నిలుస్తుంది.

# కేదార్‌నాథ్, నైనిటాల్ కొండలు దగ్ధం

మొదటి పేజీ తరువాయి

మంగళవారం (మే 26, 2026) విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం, ఉత్తరాఖండ్‌లో ఫిబ్రవరి 15 నుండి మే 24 మధ్య 375 అటవీ అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి, వీటివల్ల 319.67 హెక్టార్ల అటవీ భూమి ప్రభావితమైంది. చమోలీ జిల్లా అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది, ఇక్కడ 133 అగ్నిప్రమాదాల వల్ల 67.29 హెక్టార్ల భూమి దెబ్బతిన్నది. పౌరీ గర్వాల్‌లో 42 సంఘటనలు జరగ్గా, 58.5 హెక్టార్లు ప్రభావితమయ్యాయి. కాగా, డెహ్రాడూన్‌లో 34 అగ్ని ప్రమాదాలు జరిగి 52.46 హెక్టార్లు దెబ్బతిన్నాయి.



**ఇతర జిల్లాల్లో కూడా వాటిల్లిన నష్టం**

తెహ్రీ గఢ్వాల్‌లో 39.5 హెక్టార్లలో 42 సంఘటనలు, రుద్రప్రయాగ్‌లో 25.02 హెక్టార్లలో 37 సంఘటనలు, పిథోరగఢ్‌లో 28.25 హెక్టార్లలో 32 సంఘటనలు, ఉత్తరకాశీలో 15.85 హెక్టార్లలో 18 సంఘటనలు, నైనిటాల్‌లో 17.35 హెక్టార్లకు నష్టం కలిగించిన 13 సంఘటనలు నమోదయ్యాయి. బాగేశ్వర్, చంపావత్, అల్మోరా, ఉధమ్ సింగ్ నగర్‌లలో చిన్నవైనా ముఖ్యమైన అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో హరిద్వార్ మాత్రమే అగ్నిప్రమాదం నుంచి తప్పించుకుంది. వనరులు, సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం వల్ల అగ్నిమాపక సామర్థ్యాలు బలపడ్డాయని, అయితే బలమైన గాలులు, పొడి పరిస్థితులు సవాళ్లుగా కొనసాగుతున్నాయని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, నోడల్ ఆఫీసర్ (ఫారెస్ట్ ఫైర్) సుశాంత్ పట్నాయక్ అన్నారు.

**కేదార్‌నాథ్ సమీప గ్రామాల్లో భయాందోళన**

కేదార్‌నాథ్ వన్యప్రాణుల అభయారణ్యంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించి, స్థానికుల్లో భయాందోళనలు రేకెత్తాయి. శరణాచాయ్ అటవీ గ్రామ సర్పంచ్ దిగ్‌పాల్ రాణా మాట్లాడుతూ, మంటలు రోజురోజుకీ పెరుగుతున్నాయి, త్వరలోనే మా ఇళ్లకు చేరవచ్చు. పొగ కారణంగా వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇంత భారీ అటవీ అగ్నిప్రమాదాన్ని నేను ఎప్పుడూ చూడలేదు అని అన్నారు. స్థానికులు సహాయం చేస్తున్నారని, అయితే గాలుల వల్ల మంటలను అదుపు చేయడం కష్టంగా ఉందని ఫారెస్ట్ రేంజర్ కపిల్ గుసాయి తెలిపారు. ఎండిన ఆకులు త్వరగా మంటలు అంటుకుంటాయి, కానీ ఈ మంటలు మేము ఇంతకు ముందు ఎన్నడూ చూడనివి, అని ఆయన అన్నారు.

**ప్రభావితమైన డెహ్రాడూన్, ముస్సోరీ**

డెహ్రాడూన్ జిల్లాలోని క్యామెల్ బ్యాక్ ఫారెస్ట్‌లో చెలరేగిన భయంకరమైన మంటలను చూసి ముస్సోరీ నివాసితులు నిద్రలేచారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అమిత్ కన్వర్ మాట్లాడుతూ, వేగంగా వీస్తున్న గాలుల వల్ల మంటలను ఆర్పడం మాకు కష్టంగా ఉంది. మేము పని చేస్తున్నాము, ప్రాణనష్టం జరిగినట్లు ఎటువంటి సమాచారం లేదు అని అన్నారు. నిరంకారి మిషన్ సేవా దళ్ సభ్యులు స్థానికులతో కలిసి మంటలను ఆర్పడానికి జట్టు కట్టారు. దట్టమైన పొగ సమీప ప్రాంతాలను కమ్మేయడంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. రాతిమయమైన భూభాగం అగ్నిమాపక ప్రయత్నాలకు ఆటంకం కలిగిస్తోందని ఫారెస్టర్ ప్రకాష్ కందారి పేర్కొన్నారు.

**నైనిటాల్, అల్మోరా అగ్నిప్రమాదాలు**

నైనిటాల్ డివిజన్‌లోని పట్వాడంగర్ అడవిలో మంటలు చెలరేగాయి. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ఈ మంటలు పెట్టారని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ఆ కాష్ గంగ్వార్ తెలిపారు. అగ్నిమాపక వాహనాల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము, అని ఆయన అన్నారు. అల్మోరా జిల్లాలోని పాండేఖోలాలో మరో కార్చిచ్చు వ్యాపించి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ని వాసానికి సమీపంగా చేరుకుంది. ఎలాంటి పెద్ద సంఘటన జరగకముందే మంటలను అదుపులోకి తెచ్చామని ఫైర్ ఆఫీసర్ నరేంద్ర సింగ్ కున్వర్ తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని మొత్తం 53,483 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 37,999 చదరపు కిలోమీటర్లు అడవులతో నిండి ఉన్నందున, ఈ రాష్ట్రం అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. కఠినమైన నివారణ చర్యలు చేపట్టకపోతే, ఏటా సంభవించే అగ్నిప్రమాదాల వల్ల పచ్చదనం, వన్యప్రాణులు, మానవ నివాసాలకు నష్టం వాటిల్లుతూనే ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ప్రతిపక్షాల నిరసనల మధ్య ఉమ్మడి పౌర స్మృతి బిల్లును

# ఆమోదించిన అస్సాం అసెంబ్లీ

**వుదయం డెస్క్, మే 27 :** బుధవారం నాడు అస్సాం శాసనసభ ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లును ఆమోదించింది. అయితే, ఈ చట్టం బీజేపీ రాజకీయ ఎజెండాలో భాగమని అభివర్ణిస్తూ, విస్తృత సంప్రదింపుల కోసం దీనిని ఒక ప్రత్యేక కమిటీకి పంపాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. అధికారికంగా 'ది యూనిఫామ్ సివిల్ కోడ్, అస్సాం, 2026 బిల్లు'గా పిలిచే ఈ ప్రతిపాదిత చట్టాన్ని అసెంబ్లీ సమావేశాల్లో చర్చ, ఆమోదం కోసం చేపట్టగా, అధికార, ప్రతిపక్ష బెంచీల మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఈ బిల్లు కొన్ని వర్గాల హక్కులు, సంప్రదాయాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వాదించారు. ఇంతటి ప్రధాన చట్టపరమైన సంస్కరణను అమలు చేయడానికి ముందు సంబంధిత వర్గాలతో విస్తృత చర్చలు జరపడం అవసరమని వారు నొక్కి చెప్పారు.

**అస్సాం ఉమ్మడి పౌర స్మృతి బిల్లు 2026**

ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తరపున రాష్ట్ర కేబినెట్ మంత్రి అతుల్బో రా, అస్సాం ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ చర్యతో, ఇటువంటి చట్టాన్ని తీసుకువచ్చిన ఈశాన్య రాష్ట్రాలలో మొదటి రాష్ట్రంగా, భారతదేశంలోని మూడవ బీజేపీ పాలిత రాష్ట్రంగా అస్సాం నిలిచింది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో యూసీసీ ఏర్పాటు ఒకటి. ఈ నెల 13వ తేదీన జరిగిన తన తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఈ ప్రతిపాదనకు ఇప్పటికే ఆమోదం తెలిపింది.



**సెలెక్ట్ కమిటీ సమీక్షకు ప్రతిపక్షం విజ్ఞప్తి**

చట్టపరమైన నిపుణులు, పౌర సమాజ సమూహాలు, వివిధ వర్గాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, సమగ్రంగా పరిశీలించడానికి వీలుగా ఈ బిల్లును ఒక సెలెక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపాదిత చట్టానికి ఉండగల సామాజిక, చట్టపరమైన పరిణామాల దృష్ట్యా దానిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు శాసనసభ్యులు పేర్కొన్నారు. చర్చ సందర్భంగా, ప్రభావిత వర్గాల మధ్య తగినంత ఏకాభిప్రాయం సాధించకుండానే బీజేపీ తన భావజాల ఎజెండాను ముందుకు నెట్టడానికి ప్రయత్నిస్తోందని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. ఈ బిల్లు సమాజంలోని కొన్ని వర్గాలు పాటించే వ్యక్తిగత చట్టాలు, సాంస్కృతిక ఆచారాలకు ఆటంకం కలిగించవచ్చని కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## అందుబాటులో

# పండ్ల రసాలు

**హైదరాబాద్, మే 25 (వుదయం ప్రతినిధి) :** ఎండలో నడుస్తున్నప్పుడు చల్లని నీరు గానీ, చల్లని పానీయాలు గానీ తాగాలనిపించడం సహజం. సల్సా షర్బత్, కూల్‌డ్రింక్‌లు, పండ్లరసాల దుకాణాలు కనిపిస్తే అప్రయత్నంగానే ఎక్కువ మంది కాళ్లు అక్కడ ఆగిపోతాయి. అధిక మంది పండ్ల రసాలను ఇష్టపడుతున్నారు. సల్సా కూల్‌డ్రింక్స్(కలర్ డ్రింక్స్) ఈ మధ్య కాలంలో ఎక్కువగా బండ్లపై విక్రయిస్తున్నారు. చల్లని నీటిలో వివిధ రకాల రంగులతో కూడిన ఫ్లేవర్‌లను ఉపయోగించి ఈ సల్సాను తయారు చేస్తారు. నీటిలో ఐస్‌క్యూబ్స్ కూడా వేయడం వల్ల చల్లని పానీయాలు గొంతుకు తగలగానే ఎంతో హాయినిస్తాయి. లెమన్, ఆరెంజ్, గ్రీన్, తదితర ఫ్లేవర్‌లతో కూడిన పానీయాలు బండ్లపై అందుబాటులో ఉన్నాయి. గ్లాసుల సైజును బట్టి రూ.10 నుంచి రూ.20 వరకు విక్రయిస్తున్నారు.

# దర్యాప్తు పేరుతో దుర్వినియోగం

మొదటి పేజీ తరువాయి

పినరయి విజయన్ నివాసంలో ఈడీ సోదాలు.. రాజకీయ దాడే. ప్రశ్నించే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తు సంస్థలను కేంద్రం ప్రయోగిస్తోంది. ఈ కుట్రలకు వ్యతిరేకంగా రాజకీయంగా, న్యాయపరంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తాం. వాయిదాల పద్ధతిలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్యులపై తీవ్ర భారాన్ని మోపుతున్నారు. అన్ని రంగాల్లోనూ మోదీ ప్రభుత్వం విఫలమైంది'' అని విజయ రాఘవన్ అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రతిపక్షాలపై దాడులను కేంద్ర ప్రభుత్వం ముమ్మరం చేసిందని బీవీ రాఘవులు ఆరోపించారు. ''కాక్రోచ్ జనతా పార్టీ వెబ్‌సైట్‌ని మూసి వేయించింది. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడకుండా గవర్నర్‌తో అడ్డుకునే ప్రయత్నం చేసింది. భారత విదేశాంగ విధానం సక్రమంగా లేదు. ట్రంప్ విధానాలను మోదీ వ్యతిరేకించడం లేదు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తాం'' అని బీవీ రాఘవులు అన్నారు.

## కేరళ మాజీ సీఎం ఇంటిపై

# ఈడీ దాడులు

మొదటి పేజీ తరువాయి



సీఎంఆర్ఎల్ రూ. 1.72 కోట్లు అక్రమంగా చెల్లించిందన్న ఆరోపణలు ఈ కేసులో ఉన్నాయి. బేపూర్ ఎమ్మెల్యే పీఏ మహమ్మద్ రియాస్, ఆమె భర్తకు సంబంధించిన ప్రాంగణంలో బుధవారం సోదాలు నిర్వహిస్తున్నప్పుడు ఈడీ, టి. వీణను కూడా ప్రశ్నించింది. సీఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్ కర్త కుమారుడు, కంపెనీ బోర్డు సభ్యుడైన శరణ్ ఎస్. కర్తను కూడా ఏజెన్సీ విచారిస్తోందని అధికారులు తెలిపినట్లు వర్గాలు తెలిపాయి. సీఎంఆర్ఎల్ వ్యవహారంలో దర్యాప్తును నిలిపివేయడానికి నిరాకరిస్తూ, విచారణ కొనసాగించడానికి అనుమతించిన కేరళ హైకోర్టు తీర్పు వెలువడిన ఒక రోజు తర్వాత ఈడీ ఈ చర్య తీసుకుంది.

# గాంధీభవన్‌లో నేతల వాగ్వాదం

**మంత్రి అజారుద్దీన్ పక్కన కూర్చోవడంపై**

**కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ రగడ**

**ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే**

**స్థాయికి ఇద్దరు నేతల గొడవ**

**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌లో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ సీనియర్ నేత, మంత్రి అజారుద్దీన్ పక్కన కూర్చోవడంపై కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇ చార్జ్ ఉస్మాన్ అల్ హాజ్రీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మొదట మాటల యుద్ధంగా ప్రారంభమైన ఈ వివాదం క్రమంగా ఉద్రిక్తంగా మారి, ఇద్దరు నేతలు ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే స్థాయికి చేరింది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన ఉస్మాన్ అల్ హాజ్రీ, ఫిరోజ్‌ఖాన్‌ను తోసేయడంతో ఆయన కిందపడిపోయినట్లు సమాచారం. గాంధీభవన్‌లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ ఘటన జరగడంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. అయితే ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు నెట్టే ప్రయత్నం చేయడంతో వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. అనంతరం అక్కడున్న ఇతర కాంగ్రెస్ నేతలు, భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# డీపీఆర్‌లను కేంద్రం ఆమోదించాలి

**హైదరాబాద్, మే 27 (వుదయం ప్రతినిధి) :** మెట్రో రెండో దశ పనులపై నగరవాసుల ఆసక్తి పెరిగింది. తొలిదశకు సంబంధించి ఎల్అండ్‌టీకి రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపులు పూర్తి కావడంతో త్వరితగతిన రెండోదశ పనులకు సంబంధించిన డీపీఆర్‌లను కేంద్రం ఆమోదించాలని సిటీజనులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలో మాదిరిగానే తమకు కూడా మెట్రో రవాణాను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్అండ్‌టీకి ఇవ్వాల్సిన చెల్లింపులు కొలిక్కి రావడంతో అందరి చూపు రెండో దశ ప్రాజెక్టు నిర్మాణంపై పడింది. ఎల్అండ్‌టీకి చెల్లించాల్సిన రూ.13,600 కోట్ల అప్పును తెలంగాణ ప్రభుత్వంపై రీఫైనాన్సింగ్ చేసేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇరువర్గాలు సంతకాలు చేయడంతో ఈ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. ఈ నేపథ్యంలో మొదటిదశ ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లో పూర్తికానుంది.

## 2013 అత్యాచార కేసులో ఆశారాంకు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సమర్థించిన రాజస్థాన్ హైకోర్టు

**వుదయం డెస్క్, మే 27 :** స్వయంప్రకటిత ఆధ్యాత్మికవేత్త, అత్యాచార కేసులో దోషిగా తేలిన అశారాం బాపుకు ఉపశమనం కల్పించడానికి రాజస్థాన్హై కోర్టు బుధవారం నిరాకరించింది. 2018లో ట్రయల్ కోర్టు విధించిన శిక్ష, యావజ్జీవ కారాగార శిక్షకు వ్యతిరేకంగా చేసిన అప్పీల్‌ను కోర్టు కొట్టివేసింది. జోధ్‌పూర్ బెంచ్ ఆయనకి పాక్షిక ఉపశమనం కల్పిస్తూ, సామూహిక అత్యాచారం, నేరపూరిత కుట్ర ఆరోపణల నుండి నిర్దోషిగా విడుదల చేసింది. వెంటనే లొంగిపోవాలని కూడా కోర్టు ఆసారాన్ని ఆదేశించింది. ఆయన గతంలో అక్టోబర్ 2025 నుండి వైద్య కారణాల మీద మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు, దానిని మరో ఏడు రోజులు పొడిగించారు. జస్టిస్ అరుణ్ మోంగా, జస్టిస్ యోగేంద్ర కుమార్ పురోహిత్‌లతో కూడిన డివిజన్ బెంచ్, ఐపీసీ సెక్షన్ 376(డి), పోక్సో చట్టంలోని సెక్షన్ 5(జి)/6 కింద ఉన్న అభియోగాల నుండి ఆశారాం నిర్దోషి అని పేర్కొంది. నేరపూరిత కుట్రకు సంబంధించిన ఐపీసీ సెక్షన్ 120(బి) కింద కోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసింది. అయితే, మైనర్‌పై అత్యాచారం చేసినందుకు ఐపీసీ సెక్షన్ 376(2)(ఎఫ్) కింద ఆయనపై మోపిన నేరాన్ని కోర్టు సమర్థించింది, తద్వారా ట్రయల్ కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను యథాతథంగా ఉంచింది. ఐపీసీలోని సెక్షన్ 342 (అక్రమ నిర్బంధం), 370(4) (మానవ అక్రమ రవాణా), 506 (నేరపూరిత బెదిరింపు), 509 (మహిళ పరువుకు భంగం కలిగించడం), 354(ఎ) (లైంగిక వేధింపులు) సహా పలు నిబంధనల కింద, పోక్సో చట్టంలోని సెక్షన్లు 7/8, బాలల న్యాయ చట్టంలోని సెక్షన్ 23 కింద కూడా ఆయన నేర నిర్ధారణను హైకోర్టు ధృవీకరించింది. కాగా, ట్రయల్ కోర్టు గతంలో సెక్షన్ 370(4) ను 120(బి) మరియు 370(డి) లతో కలిపి వరుసగా 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించిన సహ నిందితులు శిల్పి అలియాస్ సంచితా గుప్తా, శరత్ చంద్రలను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. తీర్పు వెలువడిన తర్వాత, బాధితురాలి తరపు న్యాయవాది పి.సి. సోలంకి మాట్లాడుతూ, హైకోర్టు ఆశారాం శిక్షపై స్టే ఇవ్వలేదని, యావజ్జీవ కారాగార శిక్ష అమలులో ఉందని తెలిపారు. బాధితురాలితో సంప్రదించిన తర్వాత, సహ నిందితుడి నిర్దోషిత్వానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఆయన చెప్పారు.



# గ్రేటర్ హైదరాబాద్



## త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, మే 27, (వుదయం ప్రతినిధి ),**

నిజాంపేట్ ఇందిరమ్మ ఫేస్ 3 సభ్యులు నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ రవికిరణ్ వాకలపూడి ఆధ్వర్యంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వివేకానంద్ ని కలిసి వారి కాలనీలో ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జీఎం వాటర్ వర్క్ తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేష్, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేదకు సీఎం సహాయనిధి అండ



**రూ.లక్ష ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే**

**రామచంద్రాపురం మే 27 (వుదయం)**

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.తెల్లాపూర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి చెందిన నోముల నరసింహ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.లక్ష విలువైన ఎల్ఓసిని బుధవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే నర్సింహగౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలు ధరలు కాదు.. ధాన్యం మద్దతు ధర పెంచండి..



**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం..**

**సామాన్యుల సహనాన్ని పరీక్షిస్తూ ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తారా..?**

**ధాన్యం మద్దతు ధరకు కేంద్రం ఎందుకు సహకరించదు..**

**తడిసిన ధాన్యం కూడా మార్కెట్ కొనుగోలు చేస్తుంది..**

**షాద్ నగర్**

మార్కెట్ అభివృద్ధికి రూ.3.89 కోట్లు: ఎమ్మెల్యే పెట్రోల్ ధరలు పెంచే సామాన్యుల నడ్డి విరిచారు.. సిలిండర్ల ధర పెంచి బడుగు జీవుల బతుకు భారంగా మార్చారు.. ఇప్పుడు బిజెపి నాయకులు ధాన్యం తడిసిపోయిందంటూ మార్కెట్ కు వచ్చి మొసలి కన్నీరు కార్చడం, రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రస్తుత పరిస్థితులను అధికారులు పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడగా తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసినట్లు వాళ్లు ఎమ్మెల్యేకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం పలువురు రైతులు కొనుగోలుదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కోసం ఎప్పటి నుంచి అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని, ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని, ఇక్కడ నాయకులు మాత్రం డ్రామాలు ఆడడం మొదలు పెడుతున్నారని, ఈ నాటకాలు ప్రజలకు అర్థం అయ్యాయని ధ్వజమెత్తారు. పెట్రోలు ధరలు ఇప్పటికి నాలుగు సార్లు పెంచారని, అదే మద్దతు ధర పెంచి ఉంటే బాగుండేది అని హితవు పలికారు. మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని కూడా పాతధర కంటే ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైతులు అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదే విధంగా మార్కెట్లో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పాలకమండలి తోను, మార్కెట్ కార్యదర్శి తోను ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నంతకాలం పాలక మండలి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. మార్కెట్లో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు రూ.3.89 కోట్లతో సీసీ ప్లాట్ ఫాం లు, షెడ్ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితంగా చేపట్టాలని మార్కెట్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, సురేష్ గౌడ్, భరత్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, మార్కెట్ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జితేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య ,చందు నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

# త్యాగానికి ప్రతీక 'బక్రీద్'

**నేడు 'ఈద్ ఉల్ అజ్‌హా'**

**సిద్ధమైన మసీదులు, ఈద్గాహ్‌లు**

**వికారాబాద్ మే 27 (వుదయం బ్యూరో )**



త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం 6:45 గంటల నుంచి 8:30 వరకు మసీదులు, ఈద్గాహ్‌ల వద్ద 'ఈదుల్ అజ్‌హా' ప్రత్యేక నమాజును వేలాది మంది ముస్లింలు ఆచరించనున్నారు. ఇందుకోసం మసీదులన్నీ ముస్తాబై ఉన్నాయి. త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండుగలో 'ఖుర్బానీ' చేసేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. నమాజు అనంతరం తమ తహతకు తగ్గట్లు గొర్రెలు వంటి వాటిని ఖుర్బానీ చేసి ఆ మాంసాన్ని పంచిపెట్టేందుకు పూర్తి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైనది బక్రీద్. ఇబ్రహీం అలైహిస్సలాం, ఆయన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాం త్యాగస్మరణే గురువారం ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఇదుల్ అజ్‌హా (బక్రీద్)ను జరుపుకుంటుంటారు. ఇస్లామియా క్యాలెండర్ ప్రకారం 'జిల్‌హజ్' మాసం 10న ఈ పండుగను జరుపుకుంటారు. అదేరోజు పవిత్ర మక్కా నగరంలో 'హజ్' కూడా జరుగుతుంది.బక్రీద్ విశిష్టత..

బక్రీద్ పండుగను ఈదుల్ అజ్‌హాగా పేర్కొంటారు. ఖుర్బానీ అంటే సమర్పణ, త్యాగం, బలి అని అర్థం. సుమారు 4వేల ఏళ్ల క్రితం ఇరాక్ దేశంలో పండిత కుటుంబంలో జన్మించిన దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీంకు(సల్లల్లాహు అలైహివసల్లం) ఒకరోజున కల వచ్చింది. ఆ స్వప్నంలో 86 ఏళ్ల వృద్ధాప్యంలో జన్మించిన తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్‌ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ ఆ కలలో ఇబ్రాహీంను ఆదేశించినట్లు కల సారాంశం. అల్లాహ్ ఆదేశాను సారం తన కుమారుడిని బలి ఇవ్వడం కోసం సిద్ధం కాగా అల్లాహ్ దాన్ని స్వీకరించి ఇస్మాయిల్‌కు బదులు స్వర్గం నుంచి ఓ పొట్టేలు (దుంబా)ను పంపి ఖుర్బానీ చేయడమే ఈ పండుగ ప్రత్యేకత.ఖుర్బానీ ప్రాముఖ్యత..ఇబ్రాహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించిన ఈ పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈదుల్ అజ్‌హా ప్రత్యేక నమాజు అనంతరం ఖుర్బానీ చేస్తారు. ఆర్థికంగా ఉన్నవారు ఒంటరిగా గొర్రె, మేకపోతులను దానం చేస్తారు. మధ్యతరగతి వారు ఏడుగురు కలిసి ఆవును, 13 మంది కలిసి ఒంటెను ఖుర్బానీ చేసి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒకటి పేదలకు, మరొకటి బంధువులకు ఇస్తారు. ఇంకో వాటాను తమ ఇంటికి ఉపయోగించుకుంటారు.ఈసారి బక్రీద్ ఎప్పుడొచ్చింది? ఖుర్బానీ ఎందుకు చేస్తారో తెలుసా?ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం త్యాగానికి ప్రతీకగా భావించి ముస్లింలందరూ 'ఈద్ ఉల్ అద్హా' అనే పండుగను బక్రీద్ పేరిట జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఈ ఏడాది బక్రీద్ మే28న.పంచవ్యాప్తంగా ఉండే ముస్లింలు రంజాన్ తర్వాత జరుపుకునే అతి పెద్ద పండుగ బక్రీదే. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగజీవి.. ఈద్ అంటే పండుగ అని అర్థం. ఈ పండుగ చంద్రుడి దర్శనంపై ఆధారపడి ఉంటుంది. ఈ కాలంలో ముస్లింలు వలసలు ఎక్కువగా వెళ్తారు. హిజ్రీ అంటే వలస వెళ్లడం అని అర్థం. ముస్లిలందరూ తమ జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, జీవితకాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలనే నియమం ఉంది. అది కూడా కష్టపడి సంపాదించిన సొమ్ముతో, ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనలు లేకుండా, రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నానే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇదే సమయంలో ఖుర్బానీ ఇస్తారు కాబట్టి దీన్ని ఈదుల్ ఖుర్బానీ అని కూడా పిలుస్తారు. రంజాన్ మాసం ముగిసిన 70 రోజులకు ఈదుల్ అజ్హా పండుగ వస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రమైన యాత్రగా భావించే హజ్ యాత్ర కూడా ఇదే సమయంలో ప్రారంభమవుతుంది.

బక్రీద్ చరిత్రఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరు. ఆయన మక్కా పట్టణాన్ని నిర్మించి, అక్కడే నివాసం ఉంటారు. అల్లాహ్‌ను ఆరాధించడానికి ప్రార్థనా మందిరి 'కాబా' నిర్మించి దైవ ప్రవక్తగా పేరు ప్రఖ్యాతలు గడిస్తారు. అయితే ఇబ్రహీం దంపతులు ఎంతో కాలం తర్వాత ఓ బిడ్డకు జన్మనిస్తారు. తనకు ఇస్మాయిల్ అని పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచుకుంటారు. అయితే ఓ రోజు ఇబ్రహీంకు కలలో తన కుమారుడిని చంపుతున్నట్లు కనిపిస్తుంది. దీంతో అల్లాహ్ ఖుర్బానీ కోరుతున్నాడేమో అని భావించి ఒంటెను బలి ఇస్తారు.ప్రతి ఏటా ఆనవాయితీగాఅయినా మళ్లీ అదే కల రావడంతో తన బిడ్డను బలిదానం కోరుకుంటున్నాడని, ఈ విషయాన్ని తన పుత్రుడికి చెబుతాడు. తను కూడా అల్లాహ్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమని చెబుతాడు. దీంతో తన బిడ్డను బలి ఇచ్చేందుకు సిద్ధమవ్వగా, అప్పుడు అల్లాహ్ ప్రాణ త్యాగానికి బదులుగా ఓ జీవాన్ని బలి ఇవ్వాలని జిబ్రాయిల్ అనే దూత ద్వారా సందేశం పంపుతాడు. అప్పటి నుంచి ప్రతి ఏటా బక్రీద్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

## జవహర్లల నెహ్రూ వర్ధంతి సందర్భంగా హ్యాబిట్స్‌లో ఘన నివాళులు

**.దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు చిరస్మరణీయం : కడమంచి ముత్తయ్య**

**.హ్యాబిట్స్‌లో కాంగ్రెస్ నాయకుల పూలమాలలతో నివాళి కార్యక్రమం**



**శంకర్‌పల్లి, మే 27 (వుదయం):**

భారత తొలి ప్రధానమంత్రి జవహర్లల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా హ్యాబిట్స్‌లో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఎస్‌సీసీఎల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఖరీదాబాద్ ఇన్‌చార్జి రోహిత్ రెడ్డి, సెక్రటరీ నిర్మల యాదవ్, మామిడి కృష్ణ, గుజ్జుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు నెహ్రూ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కడమంచి ముత్తయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం దేశ అభివృద్ధికి జవహర్లల్ నెహ్రూ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. విద్య, పారిశ్రామిక రంగం, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని తెలిపారు.దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణలో నెహ్రూ పాత్ర ఎంతో గొప్పదని నాయకులు కొనియాడారు. యువత నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హ్యాబిట్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్యకర్తలు పాల్గొని నెహ్రూకు ఘన నివాళులు అర్పించారు.

## ప్రణాళిక బద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధి



**-పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**జిన్నారం మే 27 (వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గడ్డపోతారం మున్సిపాలిటీని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో 15 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని మాదారం లక్ష్మీపతి గూడెం వావిలాల గడ్డపోతారం కృష్ణయ్యపల్లి కాజీపల్లి జీఎంఆర్ కాలనీలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో మౌలిక వసతులను ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, వార్డుల అభివృద్ధి పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా గణేష్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు ఆయా శాఖల అధికారులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# విదేశాల్లో భారతీయ విద్యార్థుల దయనీయ పరిస్థితి

**.ఒక పూట భోజనం.. కిలోమీటర్ల నడక.. మనుగడ కోసం పోరాటం**

**.రూపాయి పతనంతో విద్యార్థుల జీవితాలు అస్తవ్యస్తం : నీరుడు సర్వేశ్ ముదిరాజ్ ఆవేదన**

**.ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సాయం అందించాలి : ప్రభుత్వాలకు విజ్ఞప్తి**

**శంకర్‌పల్లి, మే 27 (వుదయం)**



డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి విలువ రోజురోజుకూ క్షీణిస్తుండటం వల్ల విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల జీవితాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేశ్ ముదిరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లిన మధ్యతరగతి, సామాన్య కుటుంబాల విద్యార్థులు నేడు చదువు కంటే మనుగడ కోసం ఎక్కువగా పోరాడాల్సిన పరిస్థితి నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూపాయి విలువ పడిపోవడం కేవలం ఆర్థిక రంగానికే పరిమితమైన అంశం కాదని, దీని ప్రభావం నేరుగా విదేశాల్లో చదువుతున్న విద్యార్థులపై పడుతోందన్నారు. అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో జీవన వ్యయం అమాంతం పెరగడంతో భారత దేశం నుంచి తల్లిదండ్రులు పంపిస్తున్న డబ్బు అక్కడి కనీస అవసరాలకు కూడా సరిపోవడం లేదన్నారు. అద్దె గదులు, ఆహారం, ప్రయాణ ఖర్చులు, వైద్య సేవలు, విద్యా ఫీజులు అన్నీ భారీగా పెరగడంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. చాలా మంది విద్యార్థులు ఖర్చులు తగ్గించుకోవడానికి రోజుకు ఒక్క పూట మాత్రమే భోజనం చేస్తూ, కొన్నిసార్లు ఆకలితోనే గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు పాలు, బ్రెడ్, నూడుల్స్ వంటి తక్కువ ఖర్చుతో వచ్చే ఆహారంతోనే రోజులు గడుపుతున్నారని తెలిపారు. పోషకాహారం అందక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నప్పటికీ పరిస్థితుల దృష్ట్యా వారు మౌనంగా భరిస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు తమ కష్టాలు చెప్పినా వారు ఆందోళన చెందుతారనే భావనతో చాలా మంది విద్యార్థులు బాధలను దాచిపెడుతున్నారని పేర్కొన్నారు.బస్సు, మెట్రో, సబ్‌వే ఛార్జీలు కూడా భరించలేని స్థితి రావడంతో విద్యార్థులు నిత్యం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. చలికాలంలో మంచు వాతావరణంలోనూ, వర్షాల్లోనూ, రాత్రి వేళల్లోనూ నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఈ కారణంగా విద్యార్థులు తీవ్రమైన శారీరక అలసటతో పాటు అనారోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారని తెలిపారు.జీవనోపాధి కోసం చదువుతో పాటు అనేక పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని నీరుడు సర్వేశ్ ముదిరాజ్ పేర్కొన్నారు. అధికారిక పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, రెస్టారెంట్లు, గ్యాస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లు తుడవడం, సరుకులు మోసే పనులు చేయడం వంటి కష్టమైన పనులు కూడా విద్యార్థులు చేస్తున్నారని తెలిపారు. కొందరు విద్యార్థులు రాత్రి పూట పని చేసి ఉదయం తరగతులకు హాజరవుతూ నిద్రలేమితో బాధపడుతున్నారని చెప్పారు.

ఈ పరిస్థితుల వల్ల విద్యార్థులు చదువుపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి, అలసట, ఆర్థిక ఒత్తిడి కారణంగా విద్యా నైపుణ్యాలు దెబ్బతింటున్నాయని, గ్రేడ్‌లు పడిపోతున్నాయని తెలిపారు. ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లిన విద్యార్థులు మానసికంగా కుంగిపోతూ, కొందరు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. విదేశాల్లో ఒంటరితనం, ఆర్థిక భారం, ఉద్యోగ ఒత్తిడి కలిసి యువత మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు.దేశ భవిష్యత్తుకు బలమైన ఆస్తిగా నిలవాల్సిన యువత విదేశీ గడ్డపై కనీస అవసరాల కోసం అల్లాడిపోవడం బాధాకరమని ఆయన అన్నారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసరంగా పరిగణించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, అత్యవసర ఆర్థిక సహాయం, తక్కువ వడ్డీ విద్యా రుణాలు, కౌన్సెలింగ్ సదుపాయాలు అందించేలా ప్రభుత్వాలు ముందుకు రావాలని సూచించారు.విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, భారత రాయబార కార్యాలయాలు, విద్యా సంస్థలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని నీరుడు సర్వేశ్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. రూపాయి పతనాన్ని కేవలం ఆర్థిక గణాంకాల కోణంలోనే కాకుండా దాని వెనుక ఉన్న మానవీయ కోణాన్ని కూడా గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విదేశీ విద్య కోసం వెళ్లిన భారతీయ యువత తమ లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## అదిరింది.. ఒగ్గు జయలక్ష్మీ కిషోర్..



**కౌన్సిలర్ జయలక్ష్మి.. సూపర్ ఉమెన్..**

**16వ వార్డులో రూ.5 లక్షల సొంత ఖర్చుతో 35 సీసీ కెమెరాలు..**

**వార్డు రక్షణకు నడుం బిగించిన జయలక్ష్మి ఒగ్గు కిషోర్ దంపతులు..**

**నివాసితులకు రక్షణ కవచంగా క్రిస్టియన్ కాలనీ..**

**రూ. ఐదు లక్షల సొంత ఖర్చులతో ముందడుగు వేసిన మహిళా కౌన్సిలర్..**

**అభినందనలు అందుకుంటున్న కౌన్సిలర్ దంపతులు**

**షాద్ నగర్**

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 35 సీసీ కెమెరాలు.. కాలనీ చుట్టూ రక్షణ కవచంగా ఏర్పాటు చేశారు.. ఇది ప్రభుత్వం మంజూరు చేసినవి కాదు.. దాతలు ఇచ్చిన సొమ్ము కాదు.. సొంత డబ్బుతో ఒక మహిళ కౌన్సిలర్ అందిస్తున్న సేవ.. అవును ..పట్టణంలోని 16వ వార్డులో ప్రధానమైన క్రిస్టియన్ కాలనీలో కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి ఒగ్గు కిషోర్ దంపతులు తమ సొంత ఖర్చు రూ. ఐదు లక్షలు వెచ్చించి అంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దొంగల బెడద నివారణ, నేరాల నిరూపణలో పోలీసులకు సహకారంగా వీటిని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ఎప్పటినుంచో చెబుతున్నారు. దానిని పాటిస్తూ కౌన్సిలర్ జయలక్ష్మి ముందడుగు వేసి ఒకేసారి సీసీ కెమెరాలు కాలనీ మొత్తం ఏర్పాటు చేయడం సర్వత్ర ప్రశంసలు అందుకుంటుంది. ముఖ్యంగా మహిళా రక్షణ ఎంత అవసరం గుర్తించి మహిళలను దృష్టిలో ఉంచుకొని ఒక మహిళా కౌన్సిలర్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనలు అందుకుంటుంది. ఎవరైనా ఎన్నికల వరకు మాత్రమే సొంత డబ్బులు ఖర్చు పెడతారు. కొంతమంది అయితే ఖర్చు పెట్టమని పార్టీ ఇచ్చిన ఫండు కూడా లోపలే సుకుంటారు. కానీ జయలక్ష్మి కిషోర్ దంపతులు మాత్రం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కోసం, దాతల కోసం ఎదురు చూడకుండా వీటిని ఏర్పాటు చేయడం విశేషం. దీనికోసం అతిథులను పిలిచి ఆర్భాటం చేయకుండా కేవలం కాలనీవాసుల సమక్షంలో తామే ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం విశేషం. కాలనీని పూర్తిగా రక్షణలో ఉంచడమే లక్ష్యంగా ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఒగ్గి కిషోర్ దంపతులు తెలిపారు. ఎన్నికలకు ముందే ఇందుకోసం కాలనీవాసులకు హామీ ఇచ్చామని, ఇప్పుడు ఇచ్చిన హామీని ఇలా నెరవేర్చుకుంటున్నామని వారు వెల్లడించారు. కాలనీలో సీసీ కెమెరాలో ఏర్పాటు పట్ల కాలనీవాసులు, పెద్దలు, యువకులు ఒగ్గు కిషోర్ దంపతులను అభినందించారు. అన్ని కాలనీలలో ఇలాగే చేస్తే ఎంతో బాగుంటుందని పలువురు పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాతూరి వెంకట్రావు, పార్థసారథి సాయన్న టీచర్, స్వరాజ్ బాబు, మోయిన్, సలీమ్ రమేష్, మధుసూదన్ చారి, అబ్దుల్ రాబోయే జామి, పర్థ సారధి,గోపాల్ స్వామి, సలీమ్, ఆంజనేయులు కాలనీ వాసులు పాల్గొన్నారు..

# అకాల వర్షానికి తడిసిన వడ్లు..

**గుమ్మడిదలలో రైతుల రాస్తారోకో...**

**కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం**

**జాతీయ రహదారిపై వడ్లు తగలబెట్టి నిరసన**

**కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచివేత**

**గుమ్మడిదల, మే 27 (వుదయం) :**



మండల పరిధిలో అకాల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిముద్ద కావడంతో ఆగ్రహించిన రైతులు బుధవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గుమ్మడిదల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళనకు దిగుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కొనుగోలు కేంద్రాల్లో రోజురోజుకూ ధాన్యం నిల్వలు పెరుగుతున్నా వాటిని మిల్లులకు తరలించేందుకు అధికారులు లారీలను సమకూర్చడంలో విఫలమయ్యారని రైతులు ఆరోపించారు. రోజుల తరబడి కేంద్రాల వద్ద వేచిచూస్తున్న సమయంలో కురిసిన అకాల వర్షాలకు వడ్లు పూర్తిగా తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తమకు భారీ నష్టం వాటిల్లిందని మండిపడ్డారు.సమస్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొందరు రైతులు తడిసిన ధాన్యాన్ని జాతీయ రహదారిపైనే కుప్పగా పోసి నిప్పంటించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం తడిసిన వడ్ల బస్తాలతో రోడ్డుపైనే బైఠాయించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అనంతరం రెవెన్యూ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులతో చర్చలు జరిపి తక్షణమే లారీలను ఏర్పాటు చేసి ధాన్యం తరలింపు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యం కొనుగోలు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేయడంతో రైతులు ఆందోళన విరమించారు.

# ప్రతి ఒక్కరిలో దేశభక్తిని రగిలించిన మహనీయుడు వీర సావర్కర్

**- తోర్నాలలో ఘనంగా వీర సావర్కర్ జయంతి వేడుకలు**

**- మహనీయులకు వీర సావర్కర్ స్ఫూర్తి**

**- మై భారత్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్**

**సిద్దిపేట, మే 27 (వుదయం):**

మై భారత్, భారత యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ 143వ జయంతి వేడుకలను జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం తోర్నాల కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువత, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మై భారత్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. వీర సావర్కర్ పేరు లోనే స్వాతంత్ర్య స్ఫూర్తి దాగి ఉందని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం 25 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు.మదన్ లాల్ ధింగ్రా, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ లాంటి మహనీయులకు వీర సావర్కర్ స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. తన రచనలు, కవితలు, ప్రసంగాల ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తిని రగిలించిన మహనీయుడని పేర్కొన్నారు.

నేటి యువతకు వీర సావర్కర్ మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని, యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.యువత తమ ఆలోచనలు, తెలివితేటలను దేశ అభివృద్ధికి వినియోగించాలని సూచించిన ఆయన, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు విజయ్ కుమార్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి**

**సిద్దిపేట, మే 27(వుదయం ప్రతినిధి)**



బక్రీద్ (ఈద్ ఉల్ అధా) పర్వదినం సందర్భంగా యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే గొప్ప సందేశాలని పేర్కొన్నారు. దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని సూచించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.ఈ సంవత్సరం హజ్ యాత్ర పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## తడిసిన ధాన్యంపై రైతుల ఆందోళన

**జిన్నారం మే 27(వుదయం ప్రతినిధి)**

జిన్నారం మండలం కేంద్రంలో గత రాత్రి కురిసిన భారీ వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మండల కేంద్ర సమీపంలోని శివాజీ స్టేడియం వరి కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. సకాలంలో అధికార యంత్రాంగం స్పందించకపోవడమే ధాన్యం తడవడానికి కారణమన్నారు. వర్షంతో ధాన్యం తడవడంతో మరింత నష్టపోయామని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కాగా మండలంలోని ఊట్ల సోలక్పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం వర్షానికి తడిసింది.



" నిర్ణయం వెనుక తీవ్రమైన మానసిక సంఘర్షణ, సుదీర్ఘ ఆలోచన ఉన్నాయి. రాష్ట్ర తృణమూల్ అధ్యక్షుడు సుబ్రతా బక్షికి రాసిన లేఖలో, తాను పార్టీని వీడటం లేదు. బెంగాల్, దాని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఒక సాధారణ కార్యకర్తగా పార్టీతో అనుబంధం కొనసాగిస్తాను. రాజీనామా లేఖలో, కాకోలి పార్టీ పనితీరుపై పలు ఆందోళనలను లేవనెత్తారు. గత దశాబ్ద కాలంగా పశ్చిమ బెంగాల్ రాజకీయాలను ప్రభావితం చేసిన వివాదాలను ప్రస్తావించారు. అత్యంత తీవ్రమైన ఆరోపణలలో, తన పదవీ కాలంలో, పార్టీలోని మరో ప్రభావవంతమైన సభ్యుడు మహిళా కార్యకర్తల పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డారు. సీనియర్ నాయకత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ దానిని ఆపలేకపోయారు. సమాజాన్ని తీవ్రంగా కలవరపరిచాయని, తనను నైతికంగా ప్రభావితం చేశాయి. "

* కాకోలి ఘోష్ దస్తిదార్ ఎంపి , ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్

## వే'మన'పద్యం

ఎన్నిచోట్ల తిరిగి యేపాటు పడినను
అంటనియ్యక శని వెంటదిరుగు
భూమి క్రొత్తదైన భోక్తలు క్రొత్తలా
విశ్వదాభిరామ! వినురవేమ



# సమాజ విలువల కోసం పాటు పడిన ధీరుడు మండల్

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాన వతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధు లైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్య మంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవి లేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుం బంలో జన్మించినా, వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయిగా నిలిచి పోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధే పురాలో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభిం చారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లోని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజక వర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. "ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞాపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయ ప్రకాశ్ నారాయణ్ నేతృ త్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు. ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీసీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్ గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించ రాద నే సుప్రీం కారు ఆదేశాలను అనుసరించి, ఎస్సీ ఎస్టీలతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజ ర్వేష న్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలలో మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపు రానిది, చారిత్రక మైనది. మండల్ వర్ధంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండల్ కు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.



## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పర్యావరణ ఉద్యమకారులపై దుమారం రేపుతున్న సిజెఐ వాఖ్యలు!

భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, భారతదేశంలోని నిరుద్యోగ యువతను "బొద్దింకలు", "పరాన్నజీవులు" అని, వారు తమకు తాము ఉద్యోగాలు సంపాదించుకోలేక జర్నలిజం, సోషల్ మీడియాలో చేరుతున్నారని లేదా ఆర్టీఐ కార్యకర్తలుగా మారి "వ్యవస్థపై దాడి చేస్తున్నారని" సుప్రీం కోర్టు కోర్టులో చేసిన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. ఒక న్యాయవాది సీనియర్ అడ్వకేట్‌గా హోదా కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరుపుతున్నప్పుడు, మే 15న మన దేశంలోని నిరుద్యోగ యువత గురించి సీజేఐ అలాంటి వ్యాఖ్యలు చేయడం దిగ్భ్రాంతి కలిగించింది. ముఖ్యంగా, దీర్ఘకాలిక నిరుద్యోగం, భారీ ఉద్యోగ నష్టాలతో పాటు, పేదలకు 100 రోజుల పనికి హామీ ఇచ్చిన ఎంఎన్ఆర్ఈజీఏ పథకాన్ని మోదీ ప్రభుత్వం రద్దు చేసిన ఆర్థిక వ్యవస్థలో, మన యువ జనాభాలోని అనేక వర్గాలకు ఉపాధి అవకాశాలు నిరాకరిస్తున్న సమయంలో ఆయన ఇటువంటి వాఖ్యలు చేయడం కలకలం రేపింది. ఈ వాఖ్యలను అనుసరిస్తూ ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ అనే రాజకీయ ఉద్యమం, కేవలం నాలుగైదు రోజుల్లోనే కాంగ్రెస్, బీజేపీ వంటి దేశంలోని అతిపెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించడం సంచలనం కలిగిస్తున్నది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి 13.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది ఈ కాక్రోచ్ జనతా పార్టీ. ఇక వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే అనే వ్యక్తి ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది. ఇది కేవలం ఎగతాళిగా ప్రారంభించిన పార్టీలా కనిపిస్తున్నా, దేశంలోని నిరుద్యోగం, నీట్ పేపర్ లీకేజీలు, పరీక్షల కుంభకోణాలపై యువత నిరసనను తెలియజేయడానికి 5 ముఖ్యమైన డిమాండ్లను తెరపైకి తెచ్చింది. జడ్జీలకు పదవీ విరమణ తర్వాత ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు కల్పించకూడదని, పార్టీలు మారే ప్రజా ప్రతినిధులపై సుదీర్ఘకాలం పాటు ఎన్నికల నిషేధం విధించాలని, తాము కూడా ఆర్‌టీఐ పరిధిలోకి వస్తామని, పార్లమెంట్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు తప్పుడు వార్తలు ప్రచారం చేసే మీడియా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ పార్టీ డిమాండ్ చేస్తోంది. మరోవంక, పర్యావరణ ఉద్యమకారులపై ప్రధాన న్యాయమూర్తి చేసిన వాఖ్యలు సహితం కలకలం రేపుతున్నాయి. 70 మందికి పైగా న్యాయవాదులు, న్యాయ నిపుణులు ఒక బహిరంగ లేఖలో, ఇటీవలి పిపావావ్ పోర్ట్ విచారణల దృష్ట్యా, పర్యావరణ కార్యకర్తలు, క్షేత్రస్థాయి వర్గాలపై చేసిన అన్యాయమైన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విలువలను పునరుద్ఘాటించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. న్యాయ నిపుణుల ప్రగతిశీల వేదిక అయిన 'నేషనల్ అలయన్స్ ఫర్ జస్టిస్, అకౌంటబిలిటీ & రైట్స్' (ఎన్ఏజెఏఆర్) సభ్యులుగా, దశాబ్దాలుగా ఈ కోర్టు అభివృద్ధి చేసిన చట్టం, శాసనబద్ధ సంస్థలు, న్యాయశాస్త్ర పరిధిలో పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న సంబంధిత పౌరులు, వర్గాలు, సమూహాలపై అన్యాయమైన నిందలు మోపేలా ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలపై వారు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను దయచేసి ఉపసంహరించుకోవాలని, ఈ గౌరవనీయ కోర్టు అనేక ఇతర చారిత్రాత్మక కేసులలో నిర్దేశించిన పర్యావరణ న్యాయశాస్త్రాన్ని ధృవీకరించాలని వారు సీజేఐని కోరారు. గుజరాత్ పిపావావ్ పోర్టు విస్తరణకు సంబంధించిన ఇటీవలి విచారణల నేపథ్యంలో పర్యావరణ, సిఆర్జెడ్ అనుమతిని సమర్థిస్తూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వును సమీక్షించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా, పర్యావరణ అభ్యంతరాలను 'అభివృద్ధికి ఒక సాధారణ అడ్డంకి'గా అభివర్ణిస్తూ వ్యాఖ్యలు చేసింది. సహజంగానే, ఈ వ్యాఖ్యలపై పర్యావరణ న్యాయ ఉద్యమాలలో ఉన్న అనేక మంది తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ సంప్రదాయాలతో సంబంధం ఉన్న న్యాయ నిపుణులుగా, భారత సుప్రీం కోర్టు అనేక దశాబ్దాలుగా అభివృద్ధి చేసిన రాజ్యాంగ సంప్రదాయానికి ఆయన తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తారని తాము విశ్వసిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక కేసు ఫలితానికి మాత్రమే పరిమితం కానందున తాము ఈ లేఖ రాస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇది పర్యావరణ సంబంధిత వ్యాజ్యాలను రాజ్యాంగ పాలనలో ఒక అంతర్భాగంగా చూడటం నుండి, దానిని ఒక అనుమానాస్పద అడ్డంకి రూపంగా పరిగణించడం వైపు జరుగుతున్న విస్తృత న్యాయశాస్త్ర



మార్పుకు సంబంధించినదని అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, పౌరులను చట్టబద్ధమైన విధులను అమలు చేసేవారిగా గుర్తించడం నుండి, వారిని "పర్యావరణ కార్యకర్తలు అని పిలవబడేవారు" అని కొట్టిపారేయడం వైపు మళ్లడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఇంకా, రికార్డులలో వైరుధ్యాలు, లోపాలు, పరిష్కారం కాని ప్రజా సమస్యలు వెల్లడైనప్పటికీ, పర్యావరణ నిర్ణయాలను చట్టబద్ధమైన పరిశీలనకు గురిచేయడం నుండి ప్రాజెక్ట్ అనుమతులకు, పరిపాలనా నైపుణ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వైపు మారడం. ఈ వ్యవస్థాగత మార్పు భారత ప్రజా చట్ట చరిత్రకు, జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం, 2010 శాసన రూపకల్పనకు, పర్యావరణ పరిరక్షణను రాజ్యాంగ పాలనపై ఒక బాహ్య పరిమితిగా కాకుండా, దానిలో ఒక భాగంగా పదేపదే పరిగణించిన కోర్టు సొంత పర్యావరణ న్యాయశాస్త్రానికి విరుద్ధంగా ఉందని వారు విచారం వ్యక్తం చేశారు. అయితే, చట్టం, పర్యావరణ సుస్థిరత సూత్రాలు, సామాజిక సమానత్వానికి తగిన గౌరవం ఇస్తూ చేపట్టే అన్ని 'అభివృద్ధి ప్రాజెక్టుల'ను తక్షణమే నిలిపివేయాలని తమ లేఖ వాదించడం లేదని వారు స్పష్టం చేశారు. న్యాయపరమైన ఆచరణలో రాజ్యాంగబద్ధమైన పర్యావరణవాదాన్ని పునరుద్ఘాటించాలని వారుకోరారు. ఈ దిశగా, పర్యావరణ కార్యకర్తలు, క్షేత్రస్థాయి వర్గాలపై చేసిన అన్యాయమైన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని వినయపూర్వకంగా అభ్యర్థించారు.

భారతదేశంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం న్యాయ నూతన ఆవిష్కరణల నుండి ఉద్భవించిందని గుర్తించాలి. బలహీనమైన, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకు న్యాయం సమర్థవంతంగా అందనప్పుడు, ప్రజాహిత పౌరులు న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు వీలుగా సుప్రీంకోర్టు న్యాయస్థాన హోదా పరిధిని (లోకస్ స్టాండి) విస్తరించింది. పర్యావరణ ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు ఈ న్యాయ పరిధిలోని అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటిగా మారాయి. ఇటువంటి కేసుల ద్వారా, న్యాయస్థానం ఆర్టికల్స్ 21, 48ఏ, 51ఏ(జి)లకు వాస్తవమైన సారాన్ని అందించింది. ముందుజాగ్రత్త సూత్రం, ప్రజా విశ్వాస సిద్ధాంతం, తరాల మధ్య సమానత్వం వంటి భారత పర్యావరణ చట్టం ప్రాథమిక సూత్రాలను అభివృద్ధి చేసింది. ఆర్టికల్ 48 ఎ, పర్యావరణాన్ని పరిరక్షించి, మెరుగుపరచడానికి, అడవులు, వన్యప్రాణులను కాపాడటానికి రాజ్యంపై బాధ్యతను విధిస్తుంది. ఆర్టికల్ 51 ఎ(జి), అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని పరిరక్షించడం, మెరుగుపరచడం ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని వివరిస్తుంది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాల నుండి రక్షణ అనేవి జీవితం, గౌరవం, సమాన శ్రద్ధకు సంబంధించిన రాజ్యాంగ హామీలో భాగమని ధృవీకరిస్తూ, సుప్రీంకోర్టు ఈ నిబంధనలను ఆర్టికల్ 21కి, ఇటీవల ఆర్టికల్ 14కి కూడా పదేపదే అనుసంధానించింది.

న్యాయమూర్తులు, పౌరులుగా, రాజ్యాంగబద్ధమైన అధికారులుగా, సహజ పర్యావరణ పరిరక్షణ, మెరుగుదలను ప్రాథమిక విధిగా గుర్తించే ఆర్టికల్ 51ఎ(జి) నైతిక పరిధిలోనే ఉంటారు. ఈ నేపథ్యంలో, పర్యావరణ సంబంధిత వ్యాజ్యదారులు రాజ్యాంగ పాలనలో భాగస్వాములుగా కనిపిస్తారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను కలిపి పరిగణించాలని భారత పర్యావరణ న్యాయశాస్త్రం నిరంతరం గుర్తించింది. కానీ రాజ్యాంగం "అభివృద్ధి"ని కేవలం పరిమాణం, మూలధనం లేదా కార్యనిర్వాహక ప్రాధాన్యత దృక్కోణం నుండి మాత్రమే అర్థం చేసుకోవడానికి అనుమతించదు. పీఠిక గణతంత్రాన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి; హోదా, అవకాశాల సమానత్వానికి కట్టుబడి ఉండేలా చేస్తుంది; వ్యక్తి గౌరవానికి. సహజ వనరులు, మానవ జీవనోపాధిని ప్రభావితం చేసే ప్రభుత్వ చర్యలు న్యాయబద్ధత, సహేతుకత, ఏకపక్షరహిత ప్రమాణాలను పాటించాలని ఆర్టికల్స్ 14, 21 నిర్దేశిస్తున్నాయి. ఈ విషయాన్ని కేవలం “పర్యావరణం” ,“అభివృద్ధి” మధ్య సంఘర్షణగా మాత్రమే అర్థం చేసుకోకూడదు. మత్స్యకారులు, తీరప్రాంత నివాసులు, ఇతర స్థానిక వర్గాలు స్థానభ్రంశం, తగ్గిన ప్రాప్యత, జీవనోపాధి అంతరాయం లేదా పెరిగిన పర్యావరణ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు, వారి కోసం కూడా అభివృద్ధి ప్రభావితమవుతుంది. ఒక రాజ్యాంగ న్యాయస్థానం, పెద్ద కార్పొరేషన్ల ప్రవేశం, ప్రధాన ఓడరేవు మౌలిక సదుపాయాలు లేదా మొత్తం పెట్టుబడి గణాంకాలతోనే అభివృద్ధి ముగిసిపోయిందనే భావనను స్వీకరించకూడదు. అదే సమయంలో జీవనోపాధి, ఆవాసం, ఉమ్మడి వనరులు, స్థానిక ఆర్థిక భద్రత నష్టాన్ని 'ద్వితీయమైనది'గా లేదా విస్మరించదగినదిగా పరిగణించకూడదు. రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి పౌరుడికీ విలువ ఉంటుంది. పర్యావరణ నిర్ణయాల వల్ల ప్రభావితమైన ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యత పొందే హక్కు ఉంది. ప్రభావిత పౌరులు, ప్రకృతి ఆధారిత వర్గాల సమాన గౌరవం, భౌతిక భద్రత కంటే భారీ మౌలిక సదుపాయాల ప్రయోజనాలకు రాజ్యాంగం అధిక ప్రాధాన్యత ఇవ్వదు. సుప్రీంకోర్టు తన న్యాయశాస్త్రంలో సంవత్సరాలుగా ప్రజా విశ్వాస సిద్ధాంతాన్ని పదేపదే నొక్కి చెప్పింది. సహజ వనరుల సంరక్షకునిగా ప్రభుత్వం ప్రజా ప్రయోజనం కోసం ప్రజా వనరులు పరిరక్షించబడేలా నిర్ధారించాలి. మన సమిష్టి వనరుల సంరక్షకుడిగా ఉన్న ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి పౌరులు న్యాయస్థానంపై ఆధారపడతారు. వాతావరణ అస్థిరత, పర్యావరణ ఒత్తిడి నెలకొన్న ఈ కాలంలో, పోటీ పడుతున్న ఆర్థిక వాదనల నేపథ్యంలో మడ అడవులు, భూగర్భ జలాలు, నదీముఖ వ్యవస్థలు, జీవవైవిధ్య కారిడార్లు, చేపల ఆవాసాలు, గ్రామ ఉమ్మడి ఆస్తులను 'త్యాగం చేయదగినవిగా' పరిగణించాలనే బలమైన ఒత్తిళ్లను న్యాయ వ్యవస్థతో సహా ప్రభుత్వ సంస్థలు ఎదుర్కొంటున్నాయి. రాజ్యాంగ పర్యావరణవాదం ఒక భిన్నమైన దృక్పథాన్ని సూచిస్తుంది. దీనిలో పర్యావరణ చట్టం, వాతావరణ బాధ్యతలు, ప్రజా విశ్వాస సిద్ధాంతం అనేవి అభివృద్ధికి కేవలం అంచులలో పనిచేయకుండా, దాని నిబంధనలను నిర్దేశిస్తాయి. పర్యావరణ విషయాలలో సుప్రీంకోర్టు అధికారం, చట్టబద్ధత, భాగస్వామ్యం, పారదర్శకత, ప్రకృతి పట్ల శ్రద్ధ అనే రాజ్యాంగ విలువల పట్ల దాని నిబద్ధతపై ఆధారపడి ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న అనేక మంది న్యాయవాదులు, విద్యార్థులు, విద్యావేత్తలు, పౌరులు క్లిష్ట సమయాల్లో ఈ పంథాను పాటిస్తుందని సుప్రీంకోర్టు వైపు చూస్తారు.



చలసాని నరేంద్ర
9849569050

# విప్లవ వీరుడు వినాయక్ దామోదర్ సావర్కర్



వినాయక్ దామోదర్ సావర్కర్ (1883–1966) భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రాముఖ్యత గల విప్లవ వాది, రచయిత, హిందుత్వ సిద్ధాంతకర్త. ఆయన బ్రిటిష్ పాలనను వ్యతిరేకించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. సావర్కర్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, హిందూ జాతీయత భావనకు ప్రాతినిధ్యం వహించిన గొప్ప నాయకుడిగా కూడా గుర్తింపు పొందారు. సావర్కర్ 1883 మే 28న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో జన్మించారు. చిన్ననాటి నుంచే దేశభక్తితో ప్రేరితమై, బ్రిటిష్ అధికారాన్ని వ్యతిరేకిం చేందుకు సిద్ధపడ్డారు. విద్యాభ్యాసాన్ని పూణేలోని ఫెర్గ్యూసన్ కాలేజీలో పూర్తి చేసిన తరువాత, న్యాయవిద్య కోసం 1906లో లండన్‌కు వెళ్లారు. అక్కడ "ఇండియా హౌస్"లో భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని సమర్థంగా నడిపారు. 1909లో మదన్లాల్ ధింగ్రా లండన్‌లోని బ్రిటీష్ అధికారిని హత్య చేయడం సావర్కర్ ప్రభావంతోనే జరిగింది. అభినవ భారత్ సమాజ్ భారతదేశ స్వాతంత్ర్యానికి అంకితమైన విప్లవ సంస్థను స్థాపించారు. "1857: The First War of Independence" పుస్తకంలో 1857 తిరుగుబాటును మొదటి స్వాతంత్ర్య సంగ్రామంగా పేర్కొన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పనిచేసినందుకు అరెస్టు చేసి, అండమాన్ నికోబార్ దీవుల సెల్యులార్ జైలుకు పంపించారు. విడుదలైనప్పటికీ రాజకీయ కార్యకలాపాలకు బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సావర్కర్ 1923లో "హిందుత్వ" అనే గ్రంథాన్ని రచించి, హిందూ జాతీయత గురించి వివరించారు. హిందూ మతాన్ని కేవలం మతపర మైన అంశంగా కాకుండా, జాతీయ ఐక్యతకు, సంస్కృతికి కేంద్ర బిందువుగా పేర్కొన్నారు. హిందూ మహాసభను నేతృత్వం వహించి, హిందూ సంఘటనపై ప్రత్యేక దృష్టి సారించారు.1937లో హిందూ మహాసభ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేశారు.1948లో మహాత్మా గాంధీ హత్య కేసులో నిందితుడిగా ఆరోపించ బడ్డారు, కానీ తుది విచారణలో నిర్దోషిగా ప్రకటించ బడ్డారు. ఆయన రచనల్లో...1857 భారత స్వాతంత్ర్య సంగ్రామం – 1857 తిరుగుబాటును స్వాతంత్ర్య పోరాటంగా విశ్లేషించిన పుస్తకం. హిందూత్వ – హిందూ జాతీయతపై ఆధారపడిన సిద్ధాంత గ్రంథం. కాలాపాని– అండమాన్ జైలు అనుభవాలపై రచన. సావర్కర్ 1966 ఫిబ్రవరి 26న కన్ను మూశారు. ఆయన జీవితం, హిందూత్వ సిద్ధాంతం, విప్లవ స్ఫూర్తి నేటికీ చర్చనీయాంశంగా ఉన్నాయి. వినాయక్ దామోదర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య పోరాటానికి ఎనలేని సేవలు అందించిన నాయకుడు. ఆయన విప్లవ దృక్పథం, రచనలు, హిందూత్వ భావజాలం భారతదేశ రాజకీయ, సామాజిక రంగాలపై ప్రభావాన్ని చూపించాయి. దేశభక్తితో నిండిన ఆయన జీవితం కొత్త తరం ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



సంగనబట్ల
9440595494

## జీవన ప్రయాణం

రోడ్డు నువ్వు అనుకున్నట్లుగా
ఉండదు..
రోడ్డు సాఫీగా ఉంటే నువ్వేమిటి..
చంటోడు కూడా గమ్యం చేరతాడు
వంకలు, స్పీడ్ బ్రేకర్లు ఎన్నో
ఉంటాయి
వాటికి నీ అనుమతి అవసరం లేదు
రహదారి ఎలా ఉంటే ఏమి..
మనం దాటగలమనే ధైర్యం ఉండాలి
అందరికీ రోడ్డు ఒక్కటే..
కాని ఎవరి ప్రయాణం వారిదే..
ఎవరి వేగం వారిదే
అనుకున్న గమ్యాన్ని చేరడానికి..
ఎక్కువ సమయం తీసుకోకు
పోటీలో చాలా మంది ఉన్నారు
తొందరగా చేరడానికి ప్రయత్నించు..
అలాగని ప్రమాదాలు కొనితెచ్చుకోకు
వంకరటింకరగా, రద్దీగా,
గుంతలుగా..
ఉందని ప్రయాణం ఆపకు
తోచుకుంటూ, అధిగమించుకుంటూ..
గుంతల్ని చాకచక్యంగా
దాటుకుంటూ..
వంకల్ని వయ్యారంగా
తప్పించుకుంటూ..
సురక్షితంగా, త్వరగా
గమ్యం చేరు
ప్రథమ స్థానంలో
ఉంటేనే ఫలితం

మధుపాళీ
9949700037

# దేశం వెలుగుతున్నా.. ఇల్లు చీకటేనా..!?



ఒక సామాన్య కుటుంబంలో తండ్రి సంపాదన అంతంత మాత్రంగానే ఉంది అనుకుందాం. ఇంట్లో పిల్లల చదువులకు డబ్బుల్లేవు, నిత్యావసరాల సరుకులు కొనడానికి అప్పులు చేయాల్సి వస్తోంది. కానీ, ఆ తండ్రి మాత్రం వీధి అరుగు మీద కూర్చుని.. "మా వంశం గొప్పది, మా తాతల ఆస్తులు కోట్లల్లో ఉన్నాయి" అని ఊరంతా గొప్పలు చెప్పుకుంటూ తిరిగితే ఆ కుటుంబం ఆకలి తీరుతుందా..? ఈరోజు మన దేశ ఆర్థిక పరిస్థితి, సామాన్యుడి జేబును గమనిస్తే సరిగ్గా ఇలాంటి చిత్రమే కళ్లముందు కదలాడుతోంది. పత్రికలు చూసినా, టీవీలు ఆన్ చేసినా.. దేశం అద్భుతంగా అభివృద్ధి చెంది పోతోందని, ప్రపంచ దేశాల సరసన మన దేశం ఎంతో ఎత్తున నిలిచిందని పెద్ద పెద్ద అంకెలు, లెక్కలు చెప్తుంటారు. కానీ, అదే సామాన్యుడు ఉదయాన్నే సంచి పట్టుకుని కూరగాయల మార్కెట్‌కో, కిరాణా కొట్టుకో వెళ్తే.. వంద రూపాయల నోటు ఐదు నిమిషాల్లో కరిగిపోతోంది. కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, గ్యాస్ సిలిండర్, బైకులో పోయించే పెట్రోల్.. ఇలా ఒకటేమిటి, నిత్యావసరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకుతున్నాయి. దేశం వెలుగుతోందని పాలకులు చెప్తున్న మాట నిజమే అయితే.. మరి సామాన్యుడి ఇంట్లో ఇంకా చాలీచాలని బతుకులు, ఆర్థిక చీకట్లు ఎందుకు ముసురుతున్నట్లు..? ఈ ప్రశ్న ప్రతి సామాన్యుడి గుండెల్లో తొలిచేస్తోంది. ప్రస్తుతం మన సమాజం రెండు ముక్కలుగా విడిపోయింది. పెద్ద పెద్ద వ్యాపారాలు, కోటీశ్వరుల ఆస్తులు, నగరాల్లోని బహుళ అంతస్తుల భవనాల వెలుగులు పైపైకి దూసుకుపోతున్నాయి. కానీ, రెక్కాడితే గాని డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారులు, చేతివృత్తుల వారు, నెల జీతాల మధ్యతరగతి జీవులు మాత్రం రోజురోజుకూ కిందికి పడిపోతున్నారు. దేశంలో వంద మంది సంపాదనాపరులను తీసుకుంటే.. అందులో కేవలం ఒక ఐదు ఆరుగురికి మాత్రమే పెద్ద కంపెనీలలో స్థిరమైన ఉద్యోగాలు, నెల నెలా పెరిగే జీతాలు, బోనస్సులు ఉన్నాయి. మిగిలిన 94 మంది రోడ్డు పక్కన బండ్లు పెట్టుకునే వారు, భవన నిర్మాణ కార్మికులు, చిన్న దుకాణదారులు, చేనేత కార్మికులు, ముఠా కూలీలు, వ్యవసాయ కూలీలుగానే బతుకు వెళ్లదీస్తున్నారు. గతంలో జరిగిన కొన్ని హఠాత్ నిర్ణయాలు, ఆ తర్వాత వచ్చిన కరోనా లాక్డౌన్‌ల దెబ్బకు ఈ మెజారిటీ ప్రజల నడుము విరిగిపోయింది. ప్రభుత్వమేమో కేవలం ఆ కొద్దిమంది ఉన్న పెద్ద కంపెనీల లాభాలను చూసి, "దేశం అంతా వెలిగిపోతోంది" అని మురిసిపోతోంది. ఒక పెద్ద చెట్టు వేళ్లకు నీళ్లు పోయడం మానేసి, కేవలం పైనున్న కొమ్మలకు, ఆకులకు రంగులు పూస్తే ఆ చెట్టు ఎంతో కాలం బతకదు కదా..!. మన దేశానికి కావలసిన ముడి చమురు (పెట్రోల్, డీజిల్) లో దాదాపు ఎక్కువ భాగం మనం విదేశాల నుంచే కొంటున్నాం. ప్రపంచంలో ఎక్కడో యుద్ధాలు జరిగితే, అక్కడ చమురు ధరలు పెరుగుతాయి. దాంతో మనం ఎక్కువ డబ్బులు పెట్టి చమురు కొనాల్సి వస్తుంది, ఫలితంగా మన దేశ కరెన్సీ బలం తగ్గిపోతుంది. ఇక్కడ పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగగానే రవాణా ఖర్చులు పెరిగి, చివరికి సామాన్యుడు తినే ఉప్పు, పప్పు, టమోటాల ధరలు కూడా ప్రియమవుతాయి. వనరుల కోసం, ఇంధనం కోసం మనం ఇంకా విదేశాలపైనే ఆధారపడటం మన పెద్ద బలహీనత. మరోవైపు, దేశంలో చట్టబద్ధంగా జరగాల్సిన వ్యాపారాల కంటే, వెనుకదారిలో నడిచే 'నల్లధన' సామ్రాజ్యం ఒక పెద్ద భూతంలా విస్తరిస్తోంది. రాజకీయ నాయకులు, కొందరు బడా వ్యాపారవేత్తల చేతుల్లోనే ఈ సంపద కేంద్రీకృతమై మురిగిపోతోంది. ఈ దొంగ చాటు వ్యవస్థ వల్ల ప్రభుత్వానికి రావలసిన పన్నుల ఆదాయం రాదు. ఫలితంగా పేదలకు అందాల్సిన నిజమైన సాయానికి, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి నిధుల కొరత ఏర్పడుతోంది. ఇలాంటి క్లిష్ట తరుణంలో ప్రభుత్వాలు చేయాల్సింది కేవలం తాత్కాలికంగా ఎన్నికల స్టంట్లుగా 'ఉచితాలు' ప్రకటించడమో, లేదా కాగితాల మీద లెక్కలతో మాయ చేయడమో కాదు. సామాన్యుడి చేతికి పని దొరకాలి. పల్లెల్లో, చిన్నచిన్న పట్టణాల్లో ఉపాధి అవకాశాలు పెరగాలి. చిన్న తరహా పరిశ్రమలకు, చేతివృత్తులకు రాయితీలు ఇచ్చి ఆదుకోవాలి. ఎందుకంటే.. సామాన్యుడి చేతిలో నాలుగు డబ్బులు ఆడితేనే, వాడు మార్కెట్‌కి వెళ్లి వస్తువులు కొంటాడు. వాడు కొంటేనే దేశంలో చిన్న చిన్న వ్యాపారాలు నడుస్తాయి. వ్యాపారాలు నడిస్తేనే దేశ ఆర్థిక వ్యవస్థకు నిజమైన బలం వస్తుంది. కార్పొరేట్ దిగ్గజాల లాభాల అంకెల్లో కనిపించే వెలుగు కంటే.. సామాన్యుడి కళ్లలో, అతని నిండు ఇంట్లో కనిపించే తృప్తే దేశ ప్రగతికి అసలైన కొలమానం..! అప్పుడే "దేశం వెలుగుతోంది" అనే మాట ప్రతి సామాన్యుడి ఇంటా నిజమవుతుంది.



రాజేందర్ దామెర



# జాతీయం-అంతర్జాతీయం





## ప్రధాని మోదీతో విజయ్ భేటీ

**ఢిల్లీ:** తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది.

ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అదేవిధంగా.. ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు' (ప్రార్థనా గీతం) ఆలపించడానికి అనుమతిస్తూ ఆదేశాలను జారీ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపింది.

### లాహోర్‌లోని చారిత్రక హిందూ, సిక్కు పేర్లను

## పునరుద్ధరించడంపై వెనక్కితగ్గిన ప్రభుత్వం

**వుదయం డెస్క్, మే 27**

మత ఛాందసులు, సోషల్ మీడియా వ్యాఖ్యాతల నుండితీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న తర్వాత, పాకిస్తాన్‌లోని ఒక ప్రతిష్టాత్మకసాంస్కృతిక పరిరక్షణ ప్రాజెక్టుకు పెద్ద అడ్డంకి ఏర్పడింది. లాహోర్‌లోనిచారిత్రక రహదారులు, పరిసర ప్రాంతాలకు విభజనకు పూర్వం నాటి హిందూ, సిక్కు,బ్రిటిష్ కాలం నాటి పేర్లను పునరుద్ధరించాలన్న తన నిర్ణయాన్నిపాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మికంగా వాయిదా వేసింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మే నెలలో పంజాబ్ క్యాబినెట్ తొలిసారిగాఆమోదం తెలిపింది. ఇది అనేక బిలియన్ల రూపాయల లాహోర్ హెరిటేజ్ ఏరియాస్రివైవల్ (ఎల్‌హెచ్‌ఎఆర్) ప్రాజెక్ట్‌లో ఒక కీలక భాగం. ఇది నగరం వాస్తు,సాంస్కృతిక గతాన్ని పరిరక్షించే లక్ష్యంతో చేపట్టిన ఒక పట్టణ పరిరక్షణ కార్యక్రమం.ఈ ప్రాజెక్టుకు అత్యున్నత స్థాయిలో రాజకీయ మద్దతు ఉంది. మాజీ ప్రధాని,పీఎంఎల్(ఎన్) అధినేత నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె, పంజాబ్ ముఖ్యమంత్రిమరియం నవాజ్ స్వయంగా దీనికి నేతృత్వం వహించారు. అయితే, ఆన్‌లైన్‌లోవిమర్శకులు ఈ వారసత్వ పునరుద్ధరణ ప్రణాళికకు సున్నితమైన మతపరమైన కోణాన్నిజోడించడంతో, పాలకవర్గం ఆత్మరక్షణలో పడవలసి వచ్చింది. స్థానిక అధికారులు ఇప్పుడు ప్రాథమిక క్యాబినెట్ ఆమోదాల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ యూటర్న్ గురించి ప్రశ్నించగా, ఈమొత్తం విషయం ఇంకా చురుకుగా చర్చలో ఉందని పేర్కొంటూ, ఇప్పటివరకు అలాంటినిర్ణయం ఏదీ తీసుకోలేదు అని లాహోర్ డిప్యూటీ కమిషనర్ కెప్టెన్ (రిటైర్డ్)ముహమ్మద్ అలీ ఇజాజ్ స్పష్టం చేశారు. అయితే, అనధికారికంగా, భారీ ప్రజావ్యతిరేకతను నివారించడానికే మరియం నవాజ్ ప్రభుత్వం వెనకడుగు వేసిందనిఅధికారిక వర్గాలు ధృవీకరిస్తున్నాయి.తుడిచిపెట్టిన చారిత్రక ఆనవాళ్లువరుస ప్రభుత్వాలు దశాబ్దాలుగా అధికారికంగా ఇస్లామీకరణ చేసినప్పటికీ,సాధారణ లాహోరీయులు తమ దైనందిన జీవిత సంభాషణలలో తరచుగా ఉపయోగిస్తూవస్తున్న పేర్లను తిరిగి తీసుకురావడానికే ఈ వాయిదా పడిన ప్రణాళికనురూపొందించారు. ప్రతిపాదిత పునర్వ్యవస్థీకరణల ఈ విస్తృత జాబితా ప్రకారం, ప్రసిద్ధఇస్లాం పురా ప్రాంతం 1947కి ముందున్న తన అసలైన గుర్తింపు అయిన కృష్ణ నగర్‌ను తిరిగి పొందనుంది. అదేవిధంగా, ముస్తఫాబాద్ తిరిగి ధరంపురాగా మారనుండగా, మౌలానా జాఫర్ అలీ ఖాన్ చౌక్ తనకు విస్తృతంగా గుర్తింపు పొందిన లక్ష్మీ చౌక్ అనే పేరును తిరిగి పొందనుంది.ఇతర ముఖ్యమైన మార్పులలో బాబ్రీ మసీద్ చౌక్‌ను తిరిగి జైన్ మందిర్ రోడ్‌గామార్చడం, ఫాతిమా జిన్నా రోడ్‌ను క్వీన్స్ రోడ్‌గా తిరిగి ఇవ్వడం, అల్లామాఇక్బాల్ రోడ్‌ను దాని పాత జైల్ రోడ్ గుర్తింపుకు మార్చడం వంటివి ఉన్నాయి. చరిత్రకారుల ప్రకారం, కరాచీ వంటి ఇతర ప్రధాన కేంద్రాల వలె కాకుండా, విభజనతర్వాత లాహోర్ ఎన్నడూ పూర్తి భావజాల వలసకు గురికాలేదు. వచ్చిన శరణార్థులలో చాలామంది శ్రామిక వర్గ కుటుంబాలు కావడంతో, వారు అప్పటికే ఉన్న సామాజిక నిర్మాణంలో కలిసిపోయారు. అందువల్ల, నగరపు బహుళ సాంస్కృతిక,బహుళ మతపరమైన గుర్తింపు జ్ఞాపకం స్థానికులలో బలంగా నిలిచిపోయింది.

అధికారికంగా నిలిపివేసినప్పటికీ పునరుద్ధరణకు నిపుణుల మద్దతుఆన్‌లైన్‌లో చెలరేగిన నిరసనల నేపథ్యంలో, వారసత్వ కమిటీ వాస్తుశిల్పులు,చరిత్రకారులు, పండితులు, పట్టణ ప్రణాళికా నిపుణులతో కూడిన ఒక విభిన్నబృందంతో అత్యవసర సంప్రదింపుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశం,నగరపు సాంప్రదాయ పేర్లను పరిరక్షించడంలోని పౌర, చారిత్రక ప్రాముఖ్యత నుక్షుణ్ణంగా పరిశీలించింది.విభజనకు పూర్వం లాహోర్‌కు ఉన్న గుర్తింపును భవిష్యత్ తరాల కోసంకాపాడాల్సిన 'అమూల్యమైన వారసత్వం'గా విద్యావేత్తలు స్పష్టంగాఏకాభిప్రాయానికి రావడంతో సమావేశం ముగిసింది. అత్యధిక నిపుణులు పేరుపునరుద్ధరణకు గట్టిగా మద్దతు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి సంప్రదాయవాదవ్యాగర్లు, తీవ్రవాద బృందాల ఒత్తిడి కారణంగా ప్రభుత్వ రాజకీయ సంకల్పం పూర్తిగా స్తంభించిపోయింది.



## మే 30న కర్ణాటకకు కొత్త సీఎం

కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య గురువారం రాజీనామా చేస్తారని ఇప్పటికే వార్తలు రాగా.. కొత్త ముఖ్యమంత్రి మే 30న ప్రమాణ స్వీకారం చేస్తారని కాంగ్రెస్ వర్గాల సమాచారం

కర్ణాటక )లో సీఎం సిద్ధు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య ముఖ్యమంత్రి పీఠం కోసం ఎప్పటినుంచో పోటీ ఉంది. ఈ నేపథ్యంలో ఎవరి మనసూ నొప్పించకుండా ఈ నాయకత్వ మార్పు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కృషి చేస్తోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో కొన్నాళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు అతిత్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక, గురువారం సిద్ధరామయ్య తొలుత సహచర మంత్రులకు అల్పాహార విందు ఇచ్చి, అనంతరం బెంగళూరులోని లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తారని సమాచారం. మరోవైపు, డీకే శివకుమార్ రేపు ఉదయాన్నే ఢిల్లీ నుంచి నేరుగా సీఎం ఇంటికి వెళ్లనున్నారు. అక్కడ వారు సమావేశం కానున్నారని ఆయన కార్యాలయం తెలిపింది. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దాంతో సీఎం మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు వారు ఒక ఫుల్‌స్టాప్ పెట్టనున్నట్లు తెలుస్తోంది.

రేపు గవర్నర్‌ను కలవనున్న సిద్ధరామయ్యఇదిలా ఉంటే.. ప్రధానంగా సీఎం పదవికి రేసులో ఉన్నవారిలో డీకే తో పాటు జి.పరమేశ్వర పేరు వినిపిస్తోంది. తాను రాజీనామా చేసినా సీఎం పదవిని కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న అహింద వర్గాలకే కేటాయించాలని సిద్ధరామయ్య అధిష్ఠానానికి ప్రతిపాదించారు. ఇక, గురువారం సిద్ధరామయ్య తొలుత సహచర మంత్రులకు అల్పాహార విందు ఇచ్చి, అనంతరం బెంగళూరులోని లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తారని సమాచారం. దీనికి అధినాయకత్వం సమ్మతిస్తే దళిత నేత, హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వరకు అవకాశం దక్కనుంది. మరోవైపు, 2023లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం.. రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీలో భాగంగా తనకే ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చి తీరాలని అగ్రనేతల ముందు డీకే శివకుమార్ డిమాండ్ చేసినట్లు సమాచారం.




### ఆ ఉగాండా మహిళకు

## ఎబోలా నెగెటివ్

ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలా పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉగాండా నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ మహిళలో ఈ వైరస్ లక్షణాలు కనిపించడంతో.. వెంటనే అప్రమత్తమైన వైద్య విభాగం ఆమెకు పరీక్షలు నిర్వహించింది. తాజాగా ఆమెకు నెగెటివ్ రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావు ధ్రువీకరించారు. ''ఎబోలా కట్టడికి ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దు. ప్రభుత్వం, వైద్య విభాగం జారీ చేసే సమాచారంపై మాత్రమే ఆధారపడాలి'' అని సూచించారు. ఈ నెల 23న ఉగాండా దేశానికి చెందిన మహిళ ఒకరు కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తుండటంతో.. ఈ మహిళలో ఎబోలాకు సంబంధించి స్వల్ప లక్షణాలు బయటపడ్డాయి. దాంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించి ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×•)కి పంపించగా.. తాజాగా ఫలితాల్లో నెగెటివ్ అని తేలింది. దేశంలో మండుతున్న ఎండలు.. ప్రజలకు జాగ్రత్తలు చెప్పిన ప్రధాని బుండిబుగ్యో ఎబోలాకు రష్యా వ్యాక్సిన్..! ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలా •• వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో వెల్లడించారు. దక్షిణాఫ్రికాలోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు 'ఎక్స్'లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు ఎబోలా కొత్త స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది.

## ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు అస్సాం అసెంబ్లీ ఆమోదం

**వుదయం డెస్క్, మే 27** ఉమ్మడి పౌరస్మృతి ) బిల్లుకు అస్సాం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఉత్తరాఖండ్, గుజరాత్ తర్వాత దీనికి ఆమోదం తెలిపిన వ డో రాష్ట్రంగా నిలిచింది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల (ఆర్టికల్ 44) ప్రకారం.. దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలనేది దీని ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ.. సీసీ అమలుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ చట్టం అమలుపై సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. సీసీ అమలుతో సమాజంలో చాలా విషయాల్లో ఏకరూపత వస్తుందన్నారు. మహిళలను రక్షించడం, వారి గౌరవం, సమానత్వాన్ని నిర్ధరించడం ఈ బిల్లు లక్ష్యమని పేర్కొన్నారు. కేరళ మాజీ




సీఎం పినరయి విజయన్ నివాసంపై ఈడీ దాడులు సీసీలోని కీలక అంశాలు! వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం,

ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగ సమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది. సహజీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనలను సీసీలో పొందుపరిచారు.

సహ జీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరపున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వంపై నిషేధం హలాల్ విధానంపై నిషేధం ఇది ఓ రాజకీయ అజెండా: కాంగ్రెస్ భాజపా తమ రాజకీయ అజెండాలో భాగంగా ఈ చట్టాన్ని చేసిందని కాంగ్రెస్ ఆరోపించింది. సీసీలో పొందుపరిచిన బాల్య వివాహాలు, విడాకులు, భరణం, బహుభార్యత్వం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే అనేక చట్టాలు ఉన్నాయని కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత వాజెద్ అలీ చౌదరి పేర్కొన్నారు. వాటి కోసం కొత్త చట్టాన్ని అమల్లోకి తేవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని.. ఆదివాసీలను మినహాయించే ఈ చట్టాన్ని ఏకరీతి చట్టం అని ఎలా అంటామని ప్రశ్నించారు.



## ట్రంప్ పరిపాలనలో గట్టి నిఘా

**పాక్ మధ్యవర్తిత్వమే పెద్ద సమస్య : ట్రంప్ సన్నిహిత సెనెటర్**

పాకిస్థాన్‌పై అమెరికా సెనెటర్ లిండ్సేగ్రాహం తీవ్రంగా మండిపడ్డారు. అమెరికాఇరాన్ మధ్య కొనసాగుతోన్న శాంతి చర్చల్లో పాక్ మధ్యవర్తిత్వం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే పెద్ద సమస్య అంటూ పాక్‌పై విమర్శలు చేశారు. ఇరాన్‌తో శాంతిచర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇజ్రాయెల్‌తో వైరం నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ దీన్ని తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే లిండ్సే పాక్ వ్యవహారంపై విరుచుకుపడుతూ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. పాక్ మధ్యవర్తిగా వ్యవహరించడమే అతిపెద్ద సమస్య అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై సుదీర్ఘకాలంగా అది విద్వేషంతో రగిలిపోతుందన్నారు. టెల్‌అవీవ్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఇజ్రాయెల్‌పై నమ్మకం లేనందున అబ్రహాం ఒప్పందంలో పాల్గొనేది లేదని ఖవాజా చేసిన వ్యాఖ్యలను లిండ్సే ప్రస్తావించారు. ఇరాన్‌తో శాంతిచర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇజ్రాయెల్‌తో వైరం నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ దీన్ని తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే లిండ్సే పాక్ వ్యవహారంపై విరుచుకుపడుతూ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. పాక్ మధ్యవర్తిగా వ్యవహరించడమే అతిపెద్ద సమస్య అని పేర్కొన్నారు ఆ వ్యాఖ్యలు తనను భయాందోళనకు గురిచేశాయన్నారు. అబ్రహాం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల అమెరికాతో ఘర్షణల నేపథ్యంలో ఇరాన్ తన సైనిక విమానాలను పాక్ ఎయిర్‌బేస్‌లలో పార్క్ చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని లిండ్సే తన పోస్టులో ప్రస్తావిస్తూ.. ఈ విషయం అబద్ధమని కొట్టిపారేయలేమన్నారు.

## ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం

**న్యూఢిల్లీ:** శాన్ ఫ్రాన్సిస్‌కో వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంకొంత దూరం వెళ్లి తిరిగి వచ్చేసింది. సుమారు 8 గంటల పాటు ఆ విమానంలో గాలిలో ఉంది. ఆ తర్వాత విమానం సురక్షితంగా మళ్లీ ఢిల్లీలో ల్యాండ్ అయ్యింది. సాంకేతిక లోపం తలెత్తడం వల్ల విమానం మార్గమధ్యలోనే తిరుగు ప్రయాణమైనట్లు ఎయిర్‌లైన్స్ సంస్థ తెలిపింది. ఆ విమానంలో సుమారు 230 మంది ప్రయాణికులు ఉన్నారు.ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్‌కో వెళ్తున్న ఫ్లయిట్ ఏఐ173 విమానం.. మే 27వ తేదీన ఢిల్లీకి రిటర్న్ అయినట్లు ఎయిర్ ఇండియా సంస్థ పేర్కొన్నది. టెక్నికల్ సమస్య వల్ల ఆ విమానం వెనక్కి వచ్చినట్లు చెప్పారు. ఎయిర్ ఇండియా సేఫ్టీ ప్రమాణాల ప్రకారం ఆ విమానాన్ని చెక్ చేయనున్నట్లు సంస్థ ఓ ప్రకటనలో చెప్పింది. ఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లిన ఆ విమానం సుమారు మూడు గంటల పాటు జర్నీ చేసి చైనా వైమానిక క్షేత్రంలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా వెనుతిరిగింది.

ప్రయాణకులు, సిబ్బంది క్షేమంగా ఉండాలన్న ఉద్దేశంతో .. అత్యధిక ప్రాధా



న్యతను దృష్టిలో పెట్టుకుని విమానాన్ని వెనక్కి రప్పించినట్లు ఎయిర్ ఇండియా సంస్థ తెలిపింది. ఆలస్యం కలిగినందుకు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. మే 21వ తేదీన బెంగుళూరు నుంచి ఢిల్లీ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే.

## అక్టోబరు 7' సూత్రధారి హతం

హమాస్ జరిపిన 'అక్టోబరు 7' నాటి నరమేధంలో పాల్గొన్న వారిని ఇజ్రాయెల్ ఒక్కొక్కరిగా టార్గెట్ చేస్తూ వస్తోంది. తాజాగా ఈ దాడులకు సూత్రధారుల్లో ఒకరైన మహమ్మద్ బడెహ్‌ను ఐడీఎఫ్‌సీ దళాలు అంతం చేశాయి. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కట్జ్ ఆదేశాల మేరకు ఈ దాడులు చేసినట్లు ఐడీఎఫ్ దళాలు పేర్కొన్నాయి.

మంగళవారం రాత్రి గాజా నగరంలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో మరణించిన వారిలో అక్టోబరు 7 నాటి దాడులకు సూత్రధారి అయిన మహమ్మద్ ఒడెహ్ కూడా ఉన్నారు. ఇటీవల ఐడీఎఫ్ దళాల దాడుల్లో హమాస్ టాప్ లీడర్ ఎజ్జెదిన్ అల్ హద్దాద్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన స్థానంలోనే వారం క్రితం ఒడెహ్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ఆయన్ను మట్టుబెట్టింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి కట్‌జ్‌లు ఎక్స్ వేదికగా ఒడెహ్ మరణాన్ని ధ్రువీకరించారు. అక్టోబరు 7నాటి మారణకాండలో పాల్గొన్నవారందరినీ మట్టుపెడతామని ఈసందర్భంగా నెతన్యాహు ప్రతిజ్ఞ చేశారు. అయితే, దీనిపై హమాస్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

251 మందిని ఆ సంస్థ బంధించి గాజాకి తీసుకెళ్లింది. ఈ దాడుల్లో పాల్గొన్న వారిని మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ ఆపరేషన్ ప్రారంభించింది.

### సార్థక్ పీడీఎస్ కోసం రానున్న 5 ఏళ్ల లో రూ. 25,530 కోట్లు ఖర్చు చేయనున్న కేంద్రం

## స్మార్ట్ పీడీఎస్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం

**వుదయం డెస్క్, మే 27:** సార్థక్ పీడీఎస్‌ను (స్కీమ్ ఫర్ అసిస్టెన్స్ ఇన్‌ఇన్షన్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హ్యాండ్లింగ్ఇన్‌కమ్ విత్ ఆటోమేషన్ ఇన్‌పీడీఎస్) ఒక ప్రధాన పథకంగా (అంబ్రెల్లా స్కీమ్) కొనసాగించేందుకుప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాలకేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. 16వ ఆర్థిక సంఘం అవార్డు కాలంలో రూ. 25,530 కోట్ల కేంద్ర ప్రభుత్వ వాటాతో ఈ పథకాన్నికొనసాగించనున్నారు.రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో అంతర్గత (ఇంట్రాస్టేట్) ఆహార ధాన్యాల రవాణా, నిర్వహణ, ఎఫ్‌పీఎస్ డీలర్ల మార్జిన్ కోసం అయ్యే ఖర్చుల నుభరించడానికి కేంద్ర సహాయక నిబంధనలను సవరించాలని, కేంద్ర సహాయం విషయంలోప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని కూడా సీసీఈఏ నిర్ణయించింది.జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 (ఎన్ఎఫ్ఎస్ఏ) అమలును మరింతగామెరుగుపరిచేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న రెండు పథకాలైన (i)'ఎన్ఎఫ్ఎస్ఏ కింద అంతర్గతఆహార ధాన్యాల రవాణా, ఎఫ్‌పీఎస్ డీలర్లమార్జిన్ విషయంలో రాష్ట్ర సంస్థలకు సహాయం' (ii) ప్రజా పంపిణీ వ్యవస్థలోసాంకేతికత ద్వారా ఆధునికీకరణ, సంస్కరణల పథకం (స్మార్ట్ పీడీఎస్)'లనువిలీనం చేస్తూ ఈ ప్రధాన పథకాన్ని రూపొందించారు.

సార్థక్‌పీడీఎస్ పథకం ఈ లక్ష్యాలతో పని చేస్తుంది... (ఎ) అంతర్గత(ఇంట్రాస్టేట్) రేషన్ రవాణా నిర్వహణ, ఎఫ్‌పీఎస్ డీలర్ల మార్జిన్విషయంలో తప్పనిసరి ఆర్థిక సహాయం, (బి) ఎన్ఎఫ్ఎస్ఏ కింద ఆహార భద్రతపట్ల దేశ నిబద్ధతను బలోపేతం చేస్తూ లీకేజీలను తగ్గించి చివరి లబ్ధిదారునికి సేవలు అందేలా చూసే ఒక ఏకీకృత, పౌరకేంద్రీకృత,ఇంటెలిజెంట్, పరస్పర అనుసంధాన (ఇంటర్‌ఆపరబుల్) పీడీఎస్ వ్యవస్థను తయారు చేయాలనేవి ఆ లక్ష్యాలు. ఈ పథకం 31.03.2031 వరకు అమలులో ఉంటుంది.పీడీఎస్ కార్యకలాపాల్లో పారదర్శకత, భద్రత, సుస్థిరత ఉండేలా చూసుకునేందుకుకృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), నేచురల్ లాంగ్వేజ్ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ), బ్లాక్‌చైన్ వంటి అధునాతన సాంకేతికతల ద్వారాపీడీఎస్ వ్యవస్థను ఆధునికీకరించడానికి, సమగ్రంగా మార్చేందుకు, మెరుగ్గాచేసేందుకు సార్థక్‌పీడీఎస్ పథకం పనిచేస్తుంది. ఇందులో భాగంగా నిజసమయపర్యవేక్షణ కోసం ప్రామాణికమైన ఆర్కిటెక్చర్, ఏకీకృత డేటాబేస్‌ల సృష్టి,ఏఐ ఆధారిత ఫిర్యాదుల పరిష్కారం, విశ్లేషణా వ్యవస్థలు, డేటా ఆధారితపర్యవేక్షణ కోసం రాష్ట్ర కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ఐఎస్ఓ ధ్రువీకృతప్రక్రియ ఫ్రేమ్‌వర్క్‌లను ఏర్పాటు చేయనున్నారు.తగిన పరిమాణంలో నాణ్యమైన ఆహార ధాన్యాలను అందించటం ద్వారా ఆహార, పోషకాహార భద్రతను నిర్ధారిస్తూ దేశ ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని పొందేలా చూసేవిషయంలో కేంద్ర ప్రభుత్వానికి సామాజిక, చట్టపరమైన బాధ్యత ఉంది. ఎన్ఎఫ్ఎస్ఏ కింద ఉన్న 81.35 కోట్ల మంది ప్రజలకు ఇచ్చిన హామీనినెరవేర్చడానికి ఈ పథకం కృషి చేస్తుంది. చట్టబద్ధమైన, విధానపరమైన ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా రూపొందించిన సార్థక్‌పీడీఎస్.. ఆర్థిక సహాయకవిభాగాన్ని యథాతథంగా కొనసాగిస్తూనే దానిని ఆధునిక సాంకేతిక ఆధారిత పీడీఎస్ వ్యవస్థతో అనుసంధానిస్తుంది. టీపీడీఎస్‌ను అన్ని రకాలుగా (ఎండ్ టుఎండ్) కంప్యూటరైజేషన్ చేయటం, ఐఎం పీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ పీడీఎస్), స్మార్ట్ పీడీఎస్ వంటిబహుళ డిజిటలైజేషన్ కార్యక్రమాలను ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో అమలు చేసింది. వీటితో పాటు మేరా రేషన్, అన్న మిత్ర, రైట్‌ఫుల్ టార్గెటింగ్ డ్యాష్‌బోర్డ్, అన్న సహాయత వంటి పౌరకేంద్రీకృత అప్లికేషన్లను తీసుకొచ్చింది. 2023 ఏప్రిల్ 1 నుంచి స్మార్ట్ పీడీఎస్ పథకం సాంకేతికత ఆధారిత సంస్కరణలకు పునాదిగా నిలిచింది. ఇది 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రేషన్ కార్డుల పూర్తి డిజిటలైజేషన్, ఆధార్ అనుసంధానం (సీడింగ్), ఈపోస్ ద్వారా ఎఫ్‌పీఎస్ ఆటోమేషన్, ఆన్‌లైన్ కేటాయింపులు, కంప్యూటరీకరించిన సరఫరా గొలుసు నిర్వహణను సుసాధ్యం చేసింది.



## కాంగోలో ఎబోలాతో 220 మంది మృతి

**జెనీవా :** ఆఫ్రికా దేశాల్లో వేగంగా విస్తరిస్తున్న ఎబోలా మహమ్మారి లక్షణాలతో డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్ సి)లో 220 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రేయెసస్ ప్రకటించారు. అలాగే కేసుల సంఖ్య 990కు చేరినట్లు తెలిపారు. ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని, ప్రపంచ దేశాలు ఇప్పటికైనా తగిన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగో ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు 101 నిర్ధారించిన కేసులు, 10 మరణాలు నమోదైనప్పటికీ, వాస్తవ పరిస్థితి ఇంతకంటే చాలా తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ మహమ్మారిని అదుపులోకి తీసుకురావడానికి కాంగో ఆరోగ్య శాఖ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ నెల 17న ఎబోలా కారణంగా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని డబ్ల్యూహెచ్ ఓ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎబోలో వైరస్ ఉగాండాకు కూడా వ్యాపించింది. ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని, ప్రపంచ దేశాలు ఇప్పటికైనా తగిన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగో ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 101 నిర్ధారించిన కేసులు, 10 మరణాలు నమోదైనప్పటికీ, వాస్తవ పరిస్థితి ఇంతకంటే చాలా తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ మహమ్మారిని అదుపులోకి తీసుకురావ ఇప్పటి వరకూ ఉగాండాలో ఐదు కేసులు నమోదు కాగా ఒకరు చనిపోయారు. కాగా, బండిబుగ్యో ఎబోలా వైరస్ కు డబ్ల్యూహెచ్ ఓ ఆమోదించిన వ్యాక్సిన్‌లు, చికిత్సలు ఏవీ లేవు. ఈ రకం వైరస్ గతంలో కేవలం రెండుసార్లు మాత్రమే వ్యాప్తి చెందింది. 2007లో ఉగాండాలోనూ, 2012లో కాంగోలోనూ ఇది వ్యాప్తి చెందింది. ప్రస్తుతం ఎబోలా వ్యాప్తిని అరికట్టడానికి డబ్ల్యూహెచ్ ఓ కట్టుబడి ఉందని టెడ్రోస్ ఈ సందర్భంగా తెలిపారు.

## రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు



దేశవ్యాప్తంగా మార్చి నెలాఖరున ఉత్తర భారతదేశంలో ఎండలు దంచేస్తున్నాయి. మాడు పగిలిపోయేలా భానుడి భగభగలకు రాజస్థాన్‌లోని శ్రీ గంగా నగర్ పట్టణంలో ఏకంగా 48.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమైంది.తద్వారా మే 27 బుధవారం నాడు ప్రపంచంలోని అత్యంత వేడి ప్రదేశంగా గుర్తింపు ఈ పట్టణం సాధించింది. ఇదివరకు ఉత్తరప్రదేశ్‌లోని బండాలో సైతం 48.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డైన విషయం తెలిసిందే.నైరుతి ఆలస్యంతో దేశంలో ఎండల తీవ్రత రికార్డు స్థాయిలో కొనసాగుతోంది. ఉత్తర భారతంలోని ఢిల్లీ, హరియణాలు సూర్యుడి ప్రతాపంతో జనం అల్లాడిపోతుండగా.. రాజస్థాన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీగంగానగర్‌లో 48.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డైందని రాజస్థాన్ వాతావరణ శాఖ తెలిపింది. మే 27 బుధవారం రోజున ప్రపంచంలోనే అత్యంత వేడైన ప్రాంతంగా శ్రీగంగానగర్ రికార్డు పట్టేసిందని వెల్లడించింది.

## అన్నాడీఎంకేలో చీలిక లేదు: రెబల్ వర్గం ఎమ్మెల్యేలు

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అన్నాడీఎంకే తిరుగుబాటు వర్గం ఎమ్మెల్యేలు (వేలుమణి నేతృత్వంలోని ఎమ్మెల్యేలు) పళనిస్వామితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. అయితే, టీవీకే ప్రభుత్వానికి పార్టీ మద్దతు ఇవ్వాలని వేలుమణి . ఇతర ఎమ్మెల్యేలతో కలిసి గతంలో విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి షణ్ముగం మాత్రం ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అనంతరం వేలుమణి మాట్లాడుతూ అన్నాడీఎంకేలో చీలిక లేదని.. భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. పూర్తిగా మద్దతిస్తున్నట్లు తెలిపారు. తామందరం ఐక్యంగా ఉన్నామని.. మొదట షణ్ముగంను కలిసిన తర్వాత ఇక్కడికి వచ్చామని తెలిపారు. అనంతరం వేలుమణి బృందం స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిసింది. అసెంబ్లీలో అంతా ఒకే పార్టీగా పనిచేస్తామని ఆయనకు లేఖ సమర్పించింది.

శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత అన్నాడీఎంకేలో మాజీ మంత్రులు వేలుమణి, సి.వి.షణ్ముగం నాయకత్వంలో 25 మంది ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. టీవీకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటు



వేసిన వారిని పార్టీ ఫిరాయింపుల చట్టం కింద పదవి నుంచి తొలగించాలని పళని వర్గం ఎమ్మెల్యేలు సభాపతికి వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో తిరుగుబాటు ఎమ్మెల్యేలు మళ్లీ అన్నాడీఎంకే గూటికి చేరడం గమనార్హం.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్.



**2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం - ఎన్.సి.ఇ.టి.లో అర్హత సాధించడం తప్పనిసరి**

**పటాన్చెరు (వుదయం):**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 202627 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని)ను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా బి.ఎ. బి.ఎడ్., బి.ఎస్సీ. బి.ఎడ్. అనే నాలుగేళ్ల ద్యూయల్‌మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తుందని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 చట్రంలో ఇది భాగమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ శర్మ వివరిస్తూ, భవిష్యత్తు కోసం అత్యంత అర్హత కలిగిన, బహుళవిషయ పరిజ్ఞానం గల విద్యావేత్తలను తయారు చేసే లక్ష్యంతో, 12 తరగతి లేదా ఇంటర్మీడియెట్ తరువాత వెంటనే విషయ పరిజ్ఞానాన్ని వృత్తిపరమైన బోధనా శిక్షణతో అనుసంధానించడానికి సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పాఠశాల విద్యలోని వివిధ దశలలో ఉన్న విద్యార్థుల కోసం వారి వయస్సుకు తగిన అభ్యాస అనుభవాలను సృష్టించగల ఉత్సాహవంతులైన, వృత్తిపరంగా శిక్షణ పొందిన, సామాజిక బాధ్యత గల ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు.

నాలుగేళ్ల సమగ్ర కార్యక్రమం, కాబోయే ఉపాధ్యాయులకు విషయం, బోధనా పద్ధతులు, విలువలు, తరగతి గది ఆచరణలో సమగ్ర శిక్షణను అందించడమే ప్రధాన లక్షాలుగా డాక్టర్ రిచా పేర్కొన్నారు. ఈ పాఠ్యప్రణాళిక 21వ శతాబ్దపు ప్రపంచ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూనే, బాల్య దశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ), ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సమ్మిళిత విద్య, భారతీయ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ సమగ్ర అండర్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం, కొత్త పాఠశాల నిర్మాణంలోని నాలుగు దశలైన ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ (5+3+3+4) కోసం ఉపాధ్యాయులను సిద్ధం చేస్తుందని డాక్టర్ రిచా వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ ఐదేళ్ల మార్గానికి బదులుగా తమ ఉపాధ్యాయ విద్యను నాలుగేళ్లలో పూర్తి చేయవచ్చని, తద్వారా ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకోవచ్చని ఆమె తెలిపారు.202627 విద్యా సంవత్సరానికి గాను, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 223 భాగస్వామ్య సంస్థలలో (ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రాంతీయ విద్యా సంస్థ (ఆర్ఐఈ)లు, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు గీతంలో కూడా) ఈ కోర్సును అందిస్తున్నారని, దాదాపు 16,950 సీట్లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రిచా శర్మ పేర్కొన్నారు. జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎన్.సి.ఇ.టి.) 2026 ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలను నిర్వహిస్తారని, ఈ పరీక్షలో సాధించిన అర్హతను బట్టే ఆయా సంస్థలు ప్రవేశాలు కల్పిస్తాయని తెలిపారు.మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు 95 42 42 42 59 / 66 లను సంప్రదించాలని, లేదా గీతం అధికారిక వెబ్ సైట్ www.gitam.edu ను సందర్శించాలని డాక్టర్ రిచా సూచించారు.

## రైతు ప్రయోజనాలే లక్ష్యం




**ధాన్యం తరలింపులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు, అధికారులు,మిల్లర్ల సమన్వయంతోనే ధాన్యం కొనుగోళ్లు సజావు, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్ మే 27 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులకు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి జిల్లాలోని కొనుగోలు పరిస్థితులను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ----- రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నందున, ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, హమాలీ, లోడింగ్, రవాణా వంటి అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో "తాలు తరుగు" పేరుతో రైతులకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే తేమ శాతం, నాణ్యత అంచనా వేయాలని, అదనపు కోతలు విధించడం లేదా రైతులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయడం సహించబోమన్నారు.ఇటీవల జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా సమయానికి లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో పాటు సివిల్ సప్లై, వ్యవసాయ, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రైతు వ్యతిరేక పాలనకు సొంత ఇలాకే నిదర్శనం..



**వికారాబాద్: మే 27(వుదయం బొంరాస్ పేట ప్రతినిధి):**

బొంరాస్ పేట :సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న రైతు వ్యతి రేక పాలనకు ఆయన సొంత ఇలాకే అద్దం పడుతుందని కొడంగల్ నియోజకవర్గ భాజాపా ఇన్చార్జి బంటు రమేష్ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన నుద్దేశించి ఘాటుగా విమర్శించారు. బుధవారం బొంరాస్ పేట మండల కేంద్రం లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ ఆధ్వర్యం లో చేపట్టిన రైతు గోస రైతు భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పార్టీ శ్రేణులతో కల్సి మండల కేంద్రం లోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం విక్రయం లో రైతులు పడుతున్న గోసను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం తన సొంత ఇలాకాలోనే అనుసరిస్తున్న రైతు వ్యతిరేక పాలన పై ఆయన నిప్పులు చెరిగారు. ఆరుగాలం శ్రమించి తాము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా సీఎం కు సోయి లేదని ఆయన సిఎం రైతు వ్యతిరేక విధానం పై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు లో సంభందిత అధికారులు మరియు నిర్వాహకులు రైతుల వద్ద నుండి తూకం లో తరుగు పేరిట 12 కిలోలు తరుగు తీస్తూ మోసాలకు పాలపడుతున్నారని మండిపడ్డారు.నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కై పెద్ద పీట వేసిందని ఆయన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం సుత్తిలి, డబ్బనం నుండి మొదలు అన్ని వసతులు కల్పించి నట్టు ఆయన తెలిపారు. కానీ కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఇకనైన సీఎం ఏసీ గదుల్లో మొద్దు నిద్ర వీడి ధాన్యం కొనుగోలు లో జాప్యం లేకుండా రైతు పండించిన ఆఖరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని లేనిచో రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదని ఆయన హెచ్చరించారు. భాజాపా చేపట్టిన ఈ రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఓ బీ సి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య నాయుడు, వీర శైవ మండల అధ్యక్షుడు ఉప్పు జగదీష్, రాజా రామ్ రెడ్డి, మల్లేశం, డప్పు జనార్దన్, గణేష్ నాయక్, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు మెంబర్ మహేందర్, పుట్టి యాదగిరి, అనిల్ నాయక్, సుధాకర్ నాయక్, పాలేపల్లి మహేందర్ గౌడ్, నారాయణ, మెదరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం దిగుమతి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



**రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ జాప్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత వెంటనే ఓపీఎంఎస్ అప్‌లోడ్ పూర్తి చేయాలని ఆదేశం**

**సిద్దిపేట, మే 27 (వుదయం బ్యూరో)**

రైస్ మిల్లులకు వస్తున్న వరిధాన్యం దిగుమతి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. బుధవారం చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని శివ సాయి బాలాజీ రైస్ మిల్లుతో పాటు, ముస్యాల గ్రామ శివారులో గల శ్రీ రేణుక బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీలో ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మిల్లుల వద్ద దాదాపు 30 వాహనాల ధాన్యం దిగుమతికి సిద్ధంగా ఉందని, వాటిని ఎలాంటి ఆలస్యం లేకుండా అన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మిల్లుల్లో దిగుమతి జాప్యం కావడం వల్లే కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఏర్పడుతోందని ఆమె స్పష్టం చేశారు. మిల్లర్లు అదనపు పాయింట్లను ఏర్పాటు చేసి, వాహనాల దిగుమతి ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కోరారు.హమాలీల కొరత రాకుండా చూసుకోవాలి..గ్రామాల్లో స్థానికంగా అందుబాటులో ఉండే హమాలీలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వారీగా స్థానిక హమాలీలు పనిచేస్తే మిల్లుల వద్ద దిగుమతికి ఆలస్యం కాదని పేర్కొన్నారు. ఈ బాధ్యతతో పాటు ధాన్యం దిగుమతి కోసం మరికొన్ని గోదాములను అన్వేషించే పనిని స్థానిక తహసీల్దార్ చూసుకోవాలని ఆదేశించారు.రికార్డులు వెంటనే అప్‌డేట్ చేయాలిధాన్యం దిగుమతి కాగానే మిల్లర్లు అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడం, ట్రక్ షీట్ జనరేట్ చేయడం మరియు ఓపీఎంఎస్ అప్‌లోడ్‌లను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దిలీప్ కుమార్ తదితర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**– ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కుటుంబాల్లో అపార్థాలకు పరిష్కారం మహిళలు, యువతకు ఉచిత మార్గదర్శకత్వం**

**తిమ్మాజిపేట, మే 27 (వుదయం ప్రతినిధి):**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు.

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబాల్లో చిన్న చిన్న అపార్థాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే పరిష్కారం చూపించే వేదికగా ఈ సలహా కేంద్రం పని చేస్తుందని తెలిపారు. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం మరియు సామరస్యంతో సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ప్రజలకు ఉచితంగా సలహాలు, మార్గదర్శకత్వం అందించేందుకు ప్రారంభించిన ఈ కేంద్రం ద్వారా మహిళలు, యువత మరియు కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, బహదూర్ శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, మార్కెట్ డైరెక్టర్ మాధవ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వీర సావర్కర్ జయంతి ఉత్సవాలు




**సంగారెడ్డి వుదయం**

తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో మేరా యువభారత్, సిద్దిపేట్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వీర సావర్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు.కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల జయంతి ఉత్సవాలలో భాగంగా మొదటి స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, అత్యంత కఠినమైన కారాగార శిక్షను అనుభవించిన వీర సావర్కర్ జన్మదినాన్ని మేరా యువ భారత్, సిద్దిపేట్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపినారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల మాట్లాడుతూ వీర సావర్కర్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించి, జాతీయ ఉద్యమంలో యువతను ముందు నడిపినారని, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడినందుకు అండమాన్ సెల్యులార్ జైలులో కఠిన కారాగార శిక్షను 1911 నుండి 1921 వరకు అనుభవించినారు అని తెలిపినారు . జైలు జీవితము తర్వాత రత్నగిరిలో గృహనిర్బంధంలో ఉన్నప్పుడు అంటరాని తనానికి వ్యతిరేకంగా కృషి చేయడమే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరము శ్రమించిన మహావీరుడని తెలిపినారు. భారతదేశంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక్కు దేవ్ వంటి విప్లవ వీరులకు వీర సావర్కర్ రచనలు మార్గదర్శకమని తెలిపినారు .బ్రిటిష్ అధికారిని చంపిన విప్లవ వీరుడు మదన్లాల్ దింగ్రాకు న్యాయ సహాయాన్ని అందించినాడు అని, నేటి యువతకు వీర సావర్కర్ ఆదర్శమని, వీర సావర్కర్ ఆశయాలను నేటి యువత ఆకలింపు చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలిపినారు. మొదటి భారత స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఆనాటి స్వాతంత్ర సమరవీరులకు ఆదర్శప్రాయంగా నిలిచి, వారిని స్వాతంత్ర సమరంలో వారు ముందుకు సాగేటట్లు వారియందు ఉత్సాహాన్ని నింపిన మహావీరులు వీర సావర్కర్ అని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్ ,ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ లక్ష్మీ సౌభాగ్యం, డాక్టర్ జోష్ణ ,ఉమామహేశ్వరి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ విజయ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై అక్రమ కేసు అరెస్టు యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి**

**నారాయణపేట మే 27 (వుదయం ప్రతినిధి)**



ప్రముఖ విద్యావేత్త, రాజకీ య విశ్లేషకులు, మాజీ ఎమ్మె ల్సీ ప్రొఫెసర్ కే. నాగేశ్వర్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్ర మంగా కేసు నమోదు చేయ డాన్ని, ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించ డాన్ని సీపీఎం నారాయణపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కార్యదర్శి బి.వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై, ప్రజా వ్యతిరే క విధానాలపై నిరంతరం నిష్పక్షపాతంగా విశ్లేషణాత్మకంగా మాట్లాడే ప్రొఫెసర్ నాగేశ్వర్ గొంతు నొక్కేందుకే ఈ అక్రమ కేసులు బనాయిం చారన్నారు.ప్రశ్నించే గొంతుకలపై పోలీసులను ప్రయో గించి భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహసిం చడమే అన్నారు. ఇది ము మ్మాటికీ భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన అక్రమ కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ మే బేషరతుగా ఉపసంహరిం చుకోవాలనీ అరెస్టు ప్రయత్నాలను విరమించుకో వాలనీ డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో విమర్శ లను, విశ్లేషణలను స్వీకరిం చాల్సింది పోయి, ఇలా అక్ర మ కేసులతో వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటిస్తోందన్నారు. ఈ అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులంతా కలిసికట్టుగా పోరాడాలనీ కోరారు. ఇలాంటి నిర్బంధ చర్యల ద్వారా ప్రజాస్వామ్య గళాన్ని నొక్కలేరని, ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తప్పవని హెచ్చరించారు.

## బూత్ ల వారీగా బి ఎల్ ఓ లను నియమించుకోవాలి

**రాజకీయ పార్టీలకు కలెక్టర్ సూచన**

**నారాయణపేట టౌన్ మే 27(వుదయం ప్రతినిధి)**



రాజకీయ పార్టీల ప్రతినిధు లు నియోజక వర్గాలలోని బూత్ ల వారీగా బి ఎల్ వో లను నియమించుకుని ఎస్. ఐ ఆర్. ప్రక్రియకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధులుగా వ్యవహరిస్తారని,అలాగే ఎస్. ఐ ఆర్ కార్యక్రమాల పారద ర్శకత ను పర్యవేక్షిస్తారన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను లెక్కించే సమయం లో ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ బూత్ స్థాయి అధికారులకు సహాయం చేస్తారని చెప్పారు. మరణిం చిన ఓటర్లను, వేరే చోటికి మారిన ఓటర్లను, నకిలీ నమోదులను, హాజరు కానీ అర్హులైన గుర్తించడంలో సహా య పడతారని తెలిపారు. ఎస్. ఐ ఆర్ విధానాలను అర్థం చేసుకోవడంలో సహా య పడతారని, వారు నమో దు, తొలగింపు లేదా మార్పు ల కోసం ఫారాలను సరిగ్గా ఎలా పూరించాలో పౌరులకు మార్గ నిర్దేశం చేస్తారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ను కూడా విస్మరించకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారి, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమన్వ యంతో పని చేయాల్సి ఉంటుందని, అలాగే సవరణ సమావేశాలు, శిక్షణా కార్యక్ర మాలకు తప్పక హాజరు కావాల్సి ఉంటుందని, ఓటర్ల జాబితాలలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమాలలో బూత్ స్థాయి ఏజెంట్లు చురుగ్గా పాల్గొనాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు, ఇంకా బూత్ స్థాయి ఏజెంట్ల ను నియమించనీ రాజకీయ పార్టీలు ప్రతినిధులు వెంటనే నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, సీ సెక్షన్ అధికారిని జయ సుధ, రాజకీయ పార్టీల నాయకులు సలీం, సాగర్, అబ్దుల్ ఖదీర్, వెంకట్రామ్ రెడ్డి, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిపాలనపై అవగాహన అవసరం

**ప్రభుత్వ శాఖలన్నింటిపై పట్టు సాధించాలి ట్రైనీ కలెక్టర్ల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ, అదనపు కలెక్టర్లు**

**గద్వాల మే 27 (వుదయం ప్రతినిధి)**



పరిపాలనపై అవగాహన కలిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలపై శిక్షణ కలెక్టర్లు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం శిక్షణ కలెక్టర్లు ఎత్తబోయిన సాయి శివాని(మహబూబ్ నగర్), సచిన్ బసవరాజ్ గుత్తూరు(వికారాబాద్), నేలటూరు శ్రీకాంత్ రెడ్డి(నల్లగొండ), పోతరాజు హరిప్రసాద్(కరీంనగర్), పరాసు కుమార్(ఖమ్మం), సురేష్ పామూరి(నిజాంబాద్) జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా పరిపాలనపై ట్రైనీ కలెక్టర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ప్రసిద్ధి చెందిందని, కాబట్టి ఈ ప్రాంతం సీడ్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణగా పేరు పొందిందన్నారు. ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లాగా ఆవిర్భావం తర్వాత అనేక రంగాల్లో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అక్షరాస్యతలో గట్టు మండలం వెనుకబడడంతో ఆ ప్రాంత అభివృద్ధికి జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. జిల్లా పరిస్థితులపై సంపూర్ణంగా అవగాహన కలిగి ఉంటే ఎలాంటి సమస్యలు వచ్చినా సత్వరమే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై అవగాహన ఉండాలని, ఎలాంటి ఒత్తిడిలు ఎదురైనా సమన్వయంతో ఎదుర్కొంటు జిల్లా పరిపాలన కొనసాగించాలన్నారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తోందని, కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ వర్తింపజేసేందుకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులను వంద శాతం కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్లు జిల్లాలో నేరాల పరిస్థితి, ఇతర అంశాలపై అడగగా జిల్లా అధికారులు వాటి గురించి తెలియజేశారు.ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, పలు శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "ధాన్యం రవాణాను వేగవంతం చేయండి: కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం"

**వనపర్తి మే 27 (వుదయం ప్రతినిధి)**



వరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ కోసం లారీలను అదనంగా సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మిల్లుల వద్ద వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలని, కావాలంటే హమాలి కార్మికులను అదనంగా రప్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని సప్తగిరి మరియు శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి ఆయా ప్రదేశాల్లో వరి ధాన్యం నిల్వల కోసం జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఆయా రైస్ మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ వరి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం మరింతమంది కూలీలను ఏర్పాటు చేసుకొని, లారీలను ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనే అన్‌లోడ్ చేయాలని సూచించారు. గోదాముల్లో వరిని భద్రంగా నిల్వ చేయాలని తెలిపారు. శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ ఇంకా ఎన్ని సంచులు కొనుగోలు చేయాల్సి ఉందో ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌ను కలిసి లారీల కొరత తీవ్రంగా ఉందని, వరిని మిల్లులకు తరలించేందుకు అదనపు లారీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రవాణా ఖర్చులను తామే భరిస్తున్నామని రైతులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ లారీ రవాణా కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మరిన్ని లారీలను కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే రైతులు చెల్లించిన రవాణా ఖర్చులను కాంట్రాక్టర్ నుంచి వసూలు చేసి రైతులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ పాండు నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వర్షానికి తడిసిన వరి ధాన్యం

**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**



నిజాంపేట మండల వ్యాప్తంగా గత రాత్రి కురిసిన వర్షానికి రైతులు ఎండ బోసిన వరి ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు సకాలంలో జరగకపోవడంతో 15 రోజుల్లో పూర్తయ్యే ప్రక్రియ నెల రోజులు గడిచినా పూర్తి కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి వడ్లను రైస్‌మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే కల్వకుంట గ్రామంలో రైతులు కొనుగోలు కేంద్రాలలో వడ్లను తరలించి నెల రోజులు గడుస్తున్నా కాంటలు కావడం లేదని కాంటలు చేయకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు మండి పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాంటాలను త్వరగతిన పూర్తి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## పిడుగు పాటుకు గర్భం దాల్చిన పాడి ఆవు మృతి

**అక్బరుపేట/భూంపల్లి మే 27 (వుదయం)**



అక్బరుపేట భూంపల్లి మండలం ఏనుగుర్తి గ్రామంలో బుధవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. రైతు కమటం సత్యానంద్ కి చెందిన గర్భం దాల్చిన పాడి ఆవుపై పిడుగు పడి మృతి చెందింది.ఉరుములు మెరుపులతో కూడిన వర్షంకురిసిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనతో రైతుకు సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## అర్హులందరికి న్యాయం చేస్తాం: జిల్లా కలెక్టర్ సత్య శారదా



చెన్నారావుపేట మే 27 (వు దయం న్యూస్ ప్రతినిధి)

చెన్నారావుపేట మండల కేంద్రంలోని అర్హులందరికి తప్పకుండా న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ సత్య శారదా ఈ రోజు ఎల్లాయా గూడెం శివారులో పర్యటించగా వారు మాట్లాడారు. గత 15 రోజుల క్రితం జిల్లా రివ్యూ సమావేశం జరగగా ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని నెంబర్ 1 కాలనీ నెంబర్ 2కాలనీ నెంబర్ 3కాలనీ రైతుల ఇబ్బందులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు జిల్లా ఉన్నత అధికారులు భూములను సందర్శించారు. ఈరోజు ఎల్లాయగూడెం శివారు తిమ్మరహేన్ పహడ్ శివారు చెన్నరావు పేట నెంబర్ వన్ కాలనీ శివారులో సర్వే నెంబర్ 70 మరియు 314 లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వము ఎస్సీ బీసీలకు గత 60 సంవత్సరాలు క్రితం ఇచ్చిన భూములకు అప్పటి ప్రభుత్వము మూడు రంగుల పట్టాలు ఇవ్వగా గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో అట్టి భూములను అడవి అని రికార్డులు నమోదు చేసినందున పట్టా రైతులకు ఎలాంటి రుణాలు రాక ఇబ్బందులకు గురైనారని అట్టి భూములను మోకా పరిశీలన చేయమని రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దొంతి ఆదేశాలు జారీ చేయగా ఈరోజు జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద జిల్లా ఫారెస్ట్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి డిసిఓ తహసీల్దార్ అట్టి భూములను సందర్శించారు. పట్టా రైతులు కలెక్టర్ గతంలో ఇచ్చిన పట్టా పాస్ బుక్కులు చూపించగా ప్రభుత్వానికి నివేదికలు పంపించి తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి ఎల్లాయగూడెం సర్పంచ్ జినుకల కనక మల్లు భూక్య ఉమా మోహన్ నాయక్ ఉప సర్పంచ్ పానుగంటి కొమురయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు భాషబోయిన రమేష్ నాయకులు మంచాల సదయ్య యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు తక్షణమే సహాయం అందించాలి

**– బుర్ర శ్రీనివాస్ గౌడ్**
**కెజికేఎస్ జిల్లా అధ్యక్షులు**



**కమలాపురం, మే 27 (వుదయం ప్రతినిధి) :**
తాటి, ఈత వనాలు దగ్ధం కావడంతో గీతా కార్మికులు జీవిత కాలపు వృత్తిని కోల్పోయారని వారికి తక్షణమే సహాయం అందించి ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కమలాపురం మండలంలోని కమలాపురం, శనిగరం, గూనిపర్తి గ్రామాలలో దగ్ధమైన తాటి ఈత వనాలను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బండి రంజిత్ కుమార్ గౌడ లు మాట్లాడుతూ కమలాపురం మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం అగ్నిప్రమాదం సంభవించి కమలాపురం లో సుమారు 1000 తాటి ఈత చెట్లు, శనిగరం గ్రామంలో సుమారు 200 ఈత తాటి చెట్లు, గూనిపర్తి గ్రామంలో సుమారు 800 చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈక్రమంలో గీతా కార్మికులు జీవితకాలం ఉపాధిని కోల్పోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ సహాయం అందించి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ, గీత వృత్తి ఆధునీకరణకు ప్రభుత్వం నడుం బిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గట్టు శ్రీధర్గౌడ్, కమలాపూర్ గౌడ్ సంఘం అధ్యక్షులు మేడిపల్లి రాంబాబు గౌడ్ కార్యవర్గ సభ్యులు కూనూరు రవి గౌడ్, జక్కు రాజుగౌడ్, పబ్బు ఓదెలు గౌడ్, పెరుమల్ల రాజు గౌడ్ , జేరిపోతుల లక్ష్మీ నారాయణ గౌడ్, పబ్బా కుమారస్వామి గౌడ్, మండ భిక్షపతి గౌడ్, శనిగరం గీతా కార్మికులు, గట్టు శ్రీధర్ గౌడ్ , దేశిని శ్రీనివాస్ గౌడ్, గాజుల రాజు గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, గూనిపర్తి సొసైటీ అధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, డైరెక్టర్లు బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
### టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి మే 27 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌరీ ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, కొత్త రాయపర్తి కి చెందిన గారె వెంకన్న ఇటీవల మరణించగా, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గౌరీ ఉప్పలయ్య,
గారె వెంకన్న,చిత్రపటాలకు టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, ధైర్యంగా ఉండాలని ఓదార్పు చెప్పారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈకార్యక్రమంలో మండల నాయకులు ఆకుల సురేందర్రావు, ఎండి నహీం, మాచర్ల ప్రభాకర్, గ్రామ ఉప సర్పంచ్ మచ్చ రమేష్, రామారావు మధు ప్రవీణ్ ఎల్లయ్య ఉప్పలయ్య శివ పరశురాములు తదితరులుూపాల్గొన్నారు.

## వర్చువల్ డిజిటల్ మహానాడుతో టీడీపీ శక్తి ప్రదర్శన

**-వరంగల్ పోచమ్మ మైదాన్‌లో ఘనంగా నిర్వహణ.**
**-చంద్రబాబు అభివృద్ధి దిశపై ప్రత్యేక చర్చలు.**



**వర్ధన్నపేట మే 27 (వుదయం ప్రతినిధి):**
తెలంగాణ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వర్చువల్ డిజిటల్ మహానాడు" కార్యక్రమం ఘనంగా జరిగింది. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో జరిగిన ఈ మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సిద్ధాంతాలు, ప్రజా సేవ లక్ష్యాలు, అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ మహానాడును నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ అభివృద్ధికి, హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో పోషించిన పాత్రపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు.
ఐటీ రంగ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో చంద్రబాబు దూరదృష్టి నాయకత్వం కీలకమైందని పలువురు నేతలు కొనియాడారు.తెలంగాణ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కార్యక్రమంలో ప్రస్తావిస్తూ నాయకులు ప్రసంగించారు .ఈ మహానాడు
కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి, కమిటీ సభ్యురాలు చాడ మరియా (సురేఖ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సుడిద పద్మ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, జీఎల్ శ్రీధర్, పాశికంటి రమేష్, హనుమకొండ సాంబయ్య, నల్లకుంట రవి, నాగవెల్లి సురేష్, భైరపాక ప్రభాకర్, మొక్కిరాల జనార్దన్ రావు, కందుకూరి నరేష్, పిట్టల శ్రీనివాస్, పోతారాజు అనిల్, నీలం పరశురాములు, నల్ల రవి తదితర నాయకులు పాల్గొన్నారు.వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి తదితర నియోజకవర్గాల నుంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులు, తెలుగు యువత, మహిళా నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు, బాలయ్య అభిమాన సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై మహానాడుకు ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకొచ్చారు."తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యం... మహానాడు విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని నాయకులు పేర్కొన్నారు.

## నేటికి సొసైటీ ద్వారా 10 సెంటర్లలో 73 వేల ధాన్యం బస్తాలు కొనుగోలు





**సివిల్ సప్లై అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేరా రైతుల అనుమానాలు.**
**సొసైటీ సీఈవో ఆంజనేయులు.**
**ఖానాపురం, మే 27 (వుదయం ప్రతినిధి):**
రైతులు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి వరి ధాన్యం కాంటాలై ట్రాన్స్ పోర్ట్ లారీల కొరతతో మిల్లుల వద్ద దిగుమతి కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించే సివిల్ సప్లై శాఖ అధికారులు కనీసం కొనుగోలు కేంద్రాల వద్దకు లారీల కొరత ఏర్పడిన మిల్లుల వద్ద దిగుమతి కాకరైతులు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని పలువు రైతులు సివిల్ సప్లై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పరిధిలోని 10 కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి వరకు 73 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సొసైటీ సీఈవో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ మండుతున్న ఎండలకు కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతుల వరి ధాన్యం తారిపోతుందని తెలుపుతూ ట్రాన్స్ ఫోర్ట్ కొరత వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాలు ఆయన బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉన్నాయని తెలుపుతూ, రైతులు ఏర్పాటు చేసుకున్న ట్రాక్టర్లు ఆయా మిల్లుల వద్ద హమాలీల కొరతతో దిగుమతి కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతూ, తక్షణమే కొనుగోలు కేంద్రాల వద్దకు ట్రాన్స్ పోర్ట్ వాహనాలు వస్తే రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని సీఈవో తెలిపారు. మిల్లుల వద్ద అమాలీల సంఖ్యను పెంచి త్వరగా దిగుమతులు అయ్యే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు అధికారులను కోరుతూ మండుతున్న ఎండలకు వరి ధాన్యం తరిపోవడం ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితిలో రైతులు బిక్కుబిక్కుమంటూ రోజులు లెక్కపెట్టుకుంటూ గడిపే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక చొరవ తీసుకొని సివిల్ సప్లై అధికారులను ట్రాన్స్ పోర్టు కొరత లేకుండా, మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను పెంచే విధంగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ పురమాయించాలని మండల రైతులు కలెక్టర్

## మొక్క జొన్నల డబ్బులు ఖాతాలో పడలేదు : రైతుల ఆవేదన.



**ఖానాపురం, మే 27 (వుదయం ప్రతినిధి):**
ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతుల ఖాతాలో నేటి వరకు మొక్కజొన్నల డబ్బులు జమ కాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 15న మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించగా రైతుల వద్ద నుండి మండల వ్యాప్తంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా లక్ష యాభై వేల 993 బస్తాల మొక్కజొన్నలను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయగా ప్రభుత్వం నుండి నెల రోజులు దాటిన నేటి వరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు మర్రి రామస్వామి, మాజీ ఎంపీటీసీ మహిళా రైతు మర్రి కవిత, మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రైతు బోడ పూలునాయక్, జాటోత్ రమేష్, తక్కలపల్లి బాబురావు తోపాటు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ మద్దతు ధరతో రైతుల వద్ద కొనుగోలు చేసిన మొక్కజొన్న రైతులకు వెంటనే వారి ఖాతాలో మొక్కజొన్నలకు సంబంధించిన డబ్బులను జమ చేయాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**దుర్వినియోగమైన నిధులను జిపి అకౌంట్లో జమ చేయించాలి.**
**మండలంలో ఇంకా ఎన్ని జిపిలలో ఇలాంటి నిధుల దుర్వినియోగం జరుగుతుందో ?.**
**బిజెపి జిల్లా కార్యదర్శి నియోజకవర్గ సంస్థాగత కన్వీనర్ రాధాకృష్ణ.**
**ఖానాపురం, మే 27 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని అశోక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్ల పాలనలో కార్యదర్శిగా విధులు నిర్వహించిన జనార్ధన్ ఇంటి పనులను సుమారుగా నాలుగు లక్షల పై చిలుకు వసూలు చేసి జిపి అకౌంట్లో జమ చేయకుండా వాడుకున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి నియోజకవర్గ సంస్థాగత కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి నియోజకవర్గ సంస్థాగత
కన్వీనర్ మాట్లాడుతూ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని స్పెషలాఫీసర్ల పాలన సమయంలో 20242025, 20252026 సంవత్సరంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను అప్పటి కార్యదర్శి జనార్ధన్ జిపి ఖాతాలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకొని నేటి వరకు సుమారుగా నాలుగు లక్షల పైచిలుకు రూపాయలను జిపి అకౌంట్లో జమ చేయకపోవడంపై ఆగ్రహంవ్యక్తంచేస్తూ,
గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శిని, మరియు అప్పటి స్పెషల్ ఆఫీసర్ పై సంబంధిత శాఖ అధికారులు చర్య తీసుకొని జిపి నిధులనువాడుకున్న కార్యదర్శితో మరల జిపి అకౌంట్లో జమ చేయించాలని తెలుపుతూ, ఇలాంటి సంఘటనలు మండలంలోని 21 గ్రామపంచాయతీలలోని జిపి రికార్డులను పరిశీలించి ఏమైనా నిధుల దుర్వినియోగానికి కార్యదర్శిగాని స్పెషల్ ఆఫీసర్ గానీ పాల్పడ్డారోనని అనుమానం వ్యక్తం చేస్తూ తక్షణమే అన్ని గ్రామ పంచాయతీల రికార్డులను తనిఖీ చేయాలని అధికారులను బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, విచారణలో అవకతవకలు జరిగితే తక్షణమే ఆ కార్యదర్శిగాని సంబంధిత అధికారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని 21 గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఇలాంటి సంఘటనలు
పునరావృతం కాకుండా అధికారులు పకడ్బంది చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు.

## ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ: డాక్టర్ బోడ అనిల్ నాయక్.

**డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన మహిళలు, యువకులు, రైతులు.**
**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 27.**



నర్సంపేట మండలంలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జెండాను నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ మరియు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల ఆదరణ పొందుతోందన్నారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సారథ్యంలో అనతి కాలంలోనే లక్షలాది మంది పార్టీలో చేరారని తెలిపారు. ప్రతి రోజూ వందలాది మంది తెలంగాణ రక్షణ సేన కార్యాలయానికి వచ్చి పార్టీలో సభ్యత్వం పొందుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కవితమ్మ నాయకత్వంలో కోట్లాది మంది తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల్లో కవితమ్మకు పెరుగుతున్న ఆదరణను బట్టి చూస్తే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ భారీ విజయాన్ని సాధించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.
అలాగే పార్టీ ప్రకటించిన "పంచ జన్యం" పథకాల గురించి మాట్లాడుతూ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక తెలంగాణ లక్ష్యాలతో తెలంగాణ రక్షణ సేన క్షేత్రస్థాయిలో ముందుకు సాగుతోందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు నిశాంత్, రాహుల్, వంశీ, బన్నీ, వినోద్, జ్ఞానదీప్, వెంకటేష్, సురేష్, డా. వీరు, మహేందర్, కిరణ్, అభిలాష్, బిచ్చ గణేష్, మధు, నరసింహ, చందు, ఓంకార్, కిరణ్ కుమార్, మహిళా నాయకులు శాంతి, ఈరమ్మ, ఐశ్వర్య, కుమారి, దీప్తి పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లాలి



**ముగిసిన జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ.**
**శిక్షణ పొందిన మహిళలను అభినందించిన ఎంపీడీవో అద్వైత.**
**ఖానాపురం, మే 27 (వుదయం ప్రతినిధి):**
ఇంటిల్లిపాదిని చక్క దిద్దే మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లాలని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండలంలోని అశోకనగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 12 రోజుల పాటు నిర్వహించిన జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమంలో 26 మంది మహిళలు పాల్గొని 15 రకాల జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన మహిళలను ఎంపీడీవో అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల కేంద్రాల్లో జూట్ బ్యాగుల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామపంచాయతీ సంతల్లో, పాఠశాలల్లో ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జూట్ బ్యాగులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలుపుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన
బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమ, మహిళా సాధికారిక కేంద్రం వారు హర్షిత, ట్రైనర్ లక్ష్మీ, 12 రోజులపాటు శిక్షణ పొందిన 26మంది మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజానాట్యమండలి
## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొట్టేపాక రవి



**హైదరాబాద్ మే27.(వుదయం):**

హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొట్టేపాక రవి స్థాయి ద తెలంగాణ పోరాటంలో ఆనాడు ప్రజలను చైతన్యపరిచి ప్రజా వేదికగా ప్రజలను ఒక తాటిపైకి రప్పించి చైతన్యపరిచిన ప్రజానాట్యమండలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పోరాటంలో అనేక ఉద్యమాలు ఆటపాట ధూంధాం నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినటువంటి ఆనాడు వరంగల్ ఉమ్మడి నగరంలో ఉమ్మడి నగర కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాధించిన తర్వాత మూడుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు మళ్లీ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాచరికపు పాలనకు వత్తాసు పలకకుండా నిరంతరం పేద ప్రజల కోసం అనేక ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ జిల్లాలోని పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న అనేక సమస్యలను పాట రూపంలో ప్రజలలో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రస్తుతం అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల పైన పెను భారమైన నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పదే పదే పెంచుతున్నప్పటికీ వాటిని గుర్తించి ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లాలో ఇచ్చిన పిలుపులో భాగంగా
[04:17, 27/5/2026] Kottepaka Ravi Cpi: అనేక ఉద్యమాలు తమ ఆట పాటతో ఉద్యమంలో పాల్గొంటున్నారు చురుకైన ఉద్యమంలో పాల్గొంటున్న నన్ను గుర్తించి తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రజానాట్యమండలికి సిపిఐ హనుమకొండ జిల్లా సమితికి విప్లవ కళాభివందనం తెలుపుతూ రానున్న రోజులలో పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేస్తూ మళ్ళీ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని ఒక ప్రకటనలో తెలియజేశారు

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**చైతన్య మండల సమైక్య ప్రత్యేక వార్షిక మహాసభ.**
**ఈనెల 30 వరకు మహిళా వారోత్సవాలు.**
**ఉత్తమ వివో అధ్యక్షులకు సన్మానం.**
**ఎంపీడీవో వనపర్తి అద్వైత.**
**ఖానాపురం, మే 27 (వుదయం ప్రతినిధి):**



మహిళలు పురుషులకంటే తక్కువ కాదని అన్ని రంగాల్లో మహిళలు పురుషులకంటే ముందు ఉండాలని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మహిళలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చైతన్య మండల సమైక్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల సమైక్య కార్యాలయంలో ఈ నెల 30 వరకు మహిళా వారోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని మహిళను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మండల సమైక్య ప్రగతి నివేదికను చదివి సభ్యులకు వినిపించారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు వివో అధ్యక్షులు వెంకట రమణ, స్వాతి, పద్మలను శాలువాతో ఘనంగా ఏపీఎం, ఎంపీడీవో, చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమాదేవి, చైతన్య మండల సమాఖ్య అధ్యక్షురాలు తూటి ప్రభావతి, కార్యదర్శి శిరీష, కోశాదికారి లక్ష్మి, వివిధ గ్రామ సంఘాల వివో అధ్యక్షులు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాల్యమిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు



**వర్ధన్నపేట మే 27 (వుదయం ప్రతినిధి):**
ఆపదలో ఉన్న తమ బాల్యమిత్రునికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. బుధవారం మండలంలోని ల్యాబర్తి గ్రామంలో బాల్యమిత్రుడు తాటికాయల సాయిలు తండ్రి ఇటీవల తాటికాయల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా తాటికాయల సాయిలుకు తమ స్నేహితుడికి బాల్యమిత్రులు కలిసి క్వింట బియ్యం 5వేల ఆర్థిక సాయం అందించారు.స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్నేహితులు బాధితుడి కుటుంబ సభ్యులకు నగదు సహాయాన్ని అందజేశారు ."స్నేహం అంటే కష్టకాలంలో తోడుగా నిలవడమే" అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బాల్యమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచిన స్నేహితుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

**గ్రామ సర్పంచ్ కంది శ్వేత చైతన్య రెడ్డి**
**చెన్నారావుపేట మే 27 (వుదయం న్యూస్ ప్రతినిధి)**




చెన్నరావుపేట సర్పంచ్.కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి. ఈరోజు చెన్నారావుపేట గ్రామం లోని గంగిరెడ్డుల కాలనీ మరియు నెంబర్ వన్ కాలనీ లలో బడిబాట కార్యక్రమం లో చెన్నరావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ తల్లితండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు.చెన్నరావుపేట హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు ప్రత్యేకంగా మేము ఆటో ను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తల్లితండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని
అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత సౌకర్యాలని సద్వినియోగం చేసుకోవాలని ఎం.ఈ. ఓ. తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్,11 వ నంబర్ వార్డు సభ్యులు ఈసంపల్లి ఐలయ్య మరియు ఉపాధ్యాయులు వేముల కిషోర్,పోలేపల్లి రవి,రజిని,శ్రీనివాస్ రెడ్డి,స్వామి, ఇల్ల సూరయ్య,మాధురి మరియు ఆఫీస్ సిబ్బంది గుళ్ళపెల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

## హనుమండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువతకు భారీ ఉద్యోగావకాశాలు విశేష స్పందన**
**రాయపర్తి మే 27 (వుదయం ప్రతినిధి):**




నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హనుమండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ జాబ్ మేళాకు ఈనెల 29న పాలకుర్తి మండల కేంద్రంలో సోమేశ్వర కళ్యాణ మండపంలో పాలకుర్తి రాయపర్తి తొర్రూరు కొడకండ్ల పెద్దవంగర దేవరుప్పుల మండలాల నుంచి భారీ సంఖ్యలో యువత హాజరై తమ ప్రతిభను ప్రదర్శించాలి.ప్రముఖ ప్రైవేట్ సంస్థలు,కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతలు, ప్రతిభ ఆధారంగా పలువురు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులకు కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక సూచనలు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించగా, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు ట్రస్ట్ సేవలను అభినందించారు. పాల్గొన్న అభ్యర్థులు హనుమండ్ల చారిటబుల్ ట్రస్‌ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి




**చెన్నారావుపేట మే 27 (వు దయం న్యూస్ ప్రతినిధి)**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఈరోజు ఖాదర్ పేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అధ్యక్షతన ఎట్లా స్వప్న కి 28000 చెక్కు కొనకటి లక్ష్మి 18 వేల రూపాయలు చెక్కును పంపించడం జరిగింది . అదేవిధంగా గ్రామ ఉపసర్పంచ్ చాపల మధుకర్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుకూస
సాయి బాబా ఉప్పుల దేవేందర్ కుస కుమారస్వామి పెంతల స్వప్న అయినాపురం పుష్పమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎల్ఐసీలో మరోసారి వాటా విక్రయానికి కేంద్రం సన్నాహాలు



ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీలో మరోసారి వాటా విక్రయానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వచ్చే నెలలో ఈ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దాదాపు 2 శాతం వాటాకు సమానమైన షేర్లను విక్రయించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వాటా విక్రయం ద్వారా సుమారు రూ.10వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నాయి.




# ఐఆర్‌డీఏఐ కీలక నిర్ణయం

బీమా రంగంపై పాలసీదారుల నమ్మకాన్ని పెంచడం, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం బీమా కంపెనీల 'ముఖ్య నిర్వహణ అధికారుల' పనితీరును అంచనా వేసే ప్రామాణికాల్లో సవరణలు జారీ చేసింది. కేవలం సంప్రదాయ ఆర్థిక, నిర్వహణ లావాదేవీలకే పరిమితం కాకుండా.. పాలసీదారుల ప్రయోజనాలు, పారదర్శక నిర్ణయాలు, సత్వర స్పందన, స్థిరమైన విలువ సృష్టిపై మరింత దృష్టి సారించాలని



ఐఆర్‌డీఏఐ ఛైర్మన్ అజయ్ సేథ్ స్పష్టం చేశారు. కొత్త పనితీరు ప్రామాణికాల్లో ఆర్థిక పటిష్టత, ఉత్పత్తుల పనితీరు, క్లెయిములపై వేగవంత ప్రతిస్పందన, సకాలంలో ఫిర్యాదుల పరిష్కారం, వినియోగదారులను తప్పుదారి పట్టించే సమాచారాన్ని వెబ్‌సైట్ల నుంచి తొలగించడం వంటివి ప్రధానంగా ఉన్నాయి. వివరాలు స్పష్టంగా..: పాలసీల ఫీచర్లు, మినహాయింపులు, తరచుగా అడిగే ప్రశ్నలు, ప్రీమియం ధరల పెంపు వంటి వివరాలతో పాటు.. సేవలకు సంబంధించిన అభ్యర్థనలు, ఫిర్యాదుల మధ్య వ్యత్యాసాన్ని, వాటి పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని కంపెనీలు స్పష్టంగా వెల్లడించాలి. ఈ సమాచారాన్ని త్రైమాసిక, నెలవారీ ప్రాతిపదికన వెబ్‌సైట్లలో సులభంగా చూసేందుకు, అర్థమయ్యేలా ఉంచాలి. వెబ్‌సైట్లను సందర్శించే వినియోగదారుల ఫోన్ నంబర్లు లేదా వ్యక్తిగత వివరాలు అడగకుండానే, ఈ సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచడం తప్పనిసరి. కీలక అధికారుల పనితీరు సమాచారాన్ని పంచుకోవడం వల్ల పాలసీదారులు సరైన నిర్ణయాలు తీసుకునేందుకు సాధికారత లభిస్తుందని ఐఆర్‌డీఏఐ భావిస్తోంది. భవిష్యత్తులో బీమా రంగం పటిష్టత కోసం మరిన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఐఆర్‌డీఏఐ తెలిపింది. ఇతర ఆర్థిక రంగ సంస్థలతో పోల్చి, కీలకాధికారుల వేతనాలకు సంబంధించి మొత్తం బీమా రంగానికి ఒకే రకమైన విధానాన్ని అభివృద్ధి చేయడానికి లోతైన అధ్యయనం, విస్తృత సంప్రదింపులు అవసరమని గుర్తించింది. నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో బీమా, సామాజిక బాధ్యతలను ప్రోత్సహించాలని చూస్తోంది. పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై వంటి ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సవరణలు తీసుకురానున్నట్లు ఐఆర్‌డీఏఐ సభ్యుడు రాజయ్ కుమార్ సిన్హా పేర్కొన్నారు. బీమా సంస్థల్లో నాయకత్వం నిబద్ధతతో పనిచేసి, సంస్థలోని అన్ని స్థాయిల్లో ఈ సూత్రాలను అమలు చేసినప్పుడే, పాలసీదారులకు మెరుగైన సేవలు అందుతాయని ఛైర్మన్ పేర్కొన్నారు.

# సరకు రవాణాకు జెన్2 ఎయిర్‌క్రాఫ్ట్

వాణిజ్య అవసరాలు, సరకు రవాణా సేవల కోసం హైదరాబాద్‌కు చెందిన డీప్-టెక్ అంకురం బ్లూజే ఏరోస్పేస్ సరికొత్త 'జెన్2' ఎయిర్‌క్రాఫ్ట్‌ను మంగళవారం ఆవిష్కరించింది. నాలుగేళ్ల పరిశోధన అనంతరం, తాము సొంతంగా అభివృద్ధి చేసిన 'వాంటిస్' ప్లాట్‌ఫామ్ ఆధారంగా తయారైన తొలి వాణిజ్య స్థాయి ఎయిర్‌క్రాఫ్ట్ ఇదని సంస్థ వెల్లడించింది. పూర్తిగా బ్యాటరీతో పనిచేసే ఈ ఎయిర్‌క్రాఫ్ట్ 500 కిలోల గరిష్ఠ టేకాఫ్ బరువుతో పనిచేస్తూ, 200 కిలోలకు పైగా బరువును (పేలోడ్) సులభంగా మోసుకెళ్లగలదు. ప్రస్తుతం ఈ నమూనా పూర్తి స్థాయి పరీక్షల దశలో ఉందని, ప్రయోగాత్మక ప్రాజెక్టులు, పేలోడ్ పరీక్షలు, వాస్తవ పరిస్థితుల్లో మూల్యాంకనానికి దీనిని వినియోగిస్తున్నట్లు బ్లూజే ఏరోస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ అమర్ శ్రీ వత్సవాయ తెలిపారు. వాహన రంగంలో ఒకే ప్లాట్‌ఫామ్‌పై పలు మోడళ్లను తయారు చేస్తుంటారు. అదే విధంగా ఆధునిక వాయు రవాణా అవసరాలకు తగ్గట్టుగా ఎయిర్‌క్రాఫ్ట్‌లను నిర్మించే ఆర్కిటెక్చర్‌లు అవసరం. వాంటిస్ ప్లాట్‌ఫామ్ ద్వారా వివిధ వీటీఓఎల్ (రన్‌వే అవసరం లేకుండా, ఒకేసారి పైకి ఎగిరి, కిందకి దిగేవి) వేరియంట్లను వేగంగా, తక్కువ ఖర్చుతో తయారు చేయడానికి వీలవుతుంది' అని వివరించారు. భవిష్యత్తులో ఒక టన్ను బరువు మోయగల భారీ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో పాటు, ప్రయాణికుల రవాణా కోసం హైడ్రోజన్-ఎలక్ట్రిక్ లాంగ్ రేంజ్ వేరియంట్లను 2027-28 నాటికి వాంటిస్ ప్లాట్‌ఫామ్ మీదే అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.



భారత్ పెట్రోలియం, కోచి అంతర్జాతీయ విమానాశ్రయం తదితర సంస్థలతో కలిసి హైడ్రోజన్ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సొంతంగా టైప్4 కాంపోజిట్ హైడ్రోజన్ ట్యాంక్‌తో గ్రౌండ్ వెర్షన్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. బ్లూజేలో పెట్టుబడి పెట్టిన ఎండియా పార్ట్‌నర్స్ ఎండీ సతీష్ ఆంధ్ర మాట్లాడుతూ.. భారతదేశంలో సరకు రవాణా రంగం చాలా పెద్దదైనా, ఇప్పటికీ విదేశీ సాంకేతికత పైనే ఆధారపడుతున్నాం. స్వదేశీ డీప్-టెక్ ద్వారా ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిష్కారాలను సృష్టించొచ్చు. బ్లూజే రూపొందించిన జెన్2 దీనికి నిదర్శనమన్నారు.

### బైజూస్ వ్యవస్థాపకుడికి

# ఆరు నెలలు జైలు




అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్‌కు ఆరు నెలల జైలు శిక్ష పడింది. కోర్టు ధిక్కరణ కేసులో సింగపూర్ న్యాయస్థానం ఈ శిక్ష విధించిందని సమాచారం. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కోర్టు ఇచ్చిన పలు ఉత్తర్వులను ఆయన ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనకు 70,500 డాలర్ల జరిమానాను కూడా విధించింది. అంతేగాకుండా బీయార్ ఇన్వెస్ట్‌కో కంపెనీలో రవీంద్రన్ చట్టపరమైన యాజమాన్యాన్ని నిరూపించే పత్రాలను సమర్పించాలని తన ఆదేశాల్లో పేర్కొంది.
దీనిద్వారా బైజూస్ ఆల్ఫా 1 బిలియన్ టర్మ్‌లోన్-బిని బైజూస్ పొందింది. అయితే, బైజూస్ ఆల్ఫా టర్మ్‌లోన్ నిబంధనలను ఉల్లంఘించిందని, మొత్తం అప్పులో 533 మిలియన్ డాలర్లు అమెరికా నుంచి చట్టవిరుద్ధంగా తరలించినట్లు రుణదాతలు ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించి రవీంద్రన్ పలు కేసులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. సింగపూర్ కోర్టు ఇచ్చిన తీర్పుపై బైజు రవీంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ''రుణాలకు సంబంధించిన వ్యవహారంలో ప్రధాన పక్షాలన్నీ రాజీ చర్చలను దాదాపు ముగించాయి. ఇలాంటి సమయంలో నా గురించి తప్పుదోవ పట్టించే విధంగా కథనాలు రావడం దురదృష్టకరం'' అని పేర్కొన్నారు.

## జియో నుంచి సరికొత్త ప్లాన్..

ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఎంటర్‌టైన్‌మెంట్ కోరుకునే యూజర్లే లక్ష్యంగా జియో ఓటీటీ పాస్‌ను తీసుకొచ్చింది. 28 రోజుల వ్యాలిడిటీతో 15 ప్రీమియం ఓటీటీ యాప్‌లు, జియో టీవీలో వెయ్యికి పైగా ఛానళ్లు, 30 జీబీ హైస్పీడ్ డేటాతో ఈ ప్లాన్ లభిస్తుంది. ఈ పాస్ ధరను రూ.200గా కంపెనీ నిర్ణయించింది. మే 27 నుంచి ఈ ప్లాన్ అందుబాటులోకి తెస్తున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్లాన్ ద్వారా రూ.1500 విలువైన ప్రయోజనాలను కేవలం రూ.200కే అందిస్తున్నట్లు జియో వెల్లడించింది. ఈ ప్యాక్ ద్వారా వినియోగదారులు టీవీ, టాబ్లెట్, మొబైల్ పరికరాల్లో ప్రకటనలు లేకుం డా, బ్యాక్ గ్రౌండ్‌ప్లే చేస్తూ యూట్యూబ్ ప్రీమియంను యాక్సెస్ చేయొచ్చు. దీంతో పాటు లైవ్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ ఒరిజినల్స్, బ్లాక్ బస్టర్ హాలీవుడ్ కంటెంట్‌తో జియోహాట్‌స్టార్ మొబైల్+ హాలీవుడ్ యాక్సెస్‌ను అందిస్తున్నారు.

# ఒక్కొక్కరికి శామ్‌సంగ్ రూ.3.25 కోట్ల బోనస్




ఏఐ విప్లవం కారణంగా డేటా కేంద్రాలకు డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. దీంతో కంపెనీలకు పెద్ద మొత్తంలో మెమొరీ చిప్‌లు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శామ్‌సంగ్ చిప్ విభాగం భారీ వృద్ధిని సాధిస్తోంది. తమ మెమొరీ చిప్‌లకు భారీ డిమాండ్ రావడంతో ఉద్యోగులకు జాక్‌పాట్ తగిలింది. గత త్రైమాసికంలో తమ ఆదాయం 49 రెట్లు పెరగడంతో ఒక్కో ఉద్యోగికి రూ.3.25 కోట్ల బోనస్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ బోనస్ మంజూరుకు అనుకూలంగా బోర్డు ఓటు వేసినట్లు తెలుస్తోంది. దీంతో త్వరలో శామ్‌సంగ్ చిప్ డివిజన్ ఉద్యోగులు కోటీశ్వరులు కానున్నారు.
కంపెనీకి వస్తున్న లాభాలే కాకుండా.. చిప్ విభాగం ఉద్యోగులు ఇటీవల చేపట్టిన సమ్మె కూడా ఈ బోనస్ ప్రకటనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. 'పనితీరు ఆధారిత బోనస్', జీతాల పెంపు వంటి తమ డిమాండ్లు నెరవేర్చకపోతే 18 రోజుల పాటు సమ్మె చేస్తామని ఇటీవల శామ్‌సంగ్ చిప్ విభాగం ఉద్యోగులు స్పష్టంచేశారు. అయితే సెమీకండక్టర్ తయారీలో ఒక్క రోజు సమ్మె జరిగినా కంపెనీకి రూ.కోట్లలో నష్టం వస్తుంది. ప్రపంచ సరఫరా గొలుసుకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో సమ్మె నివారించడానికి ఉద్యోగుల సంఘంతో కంపెనీ ఓ ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం ఫలితంగానే చిప్ విభాగంలోని 78వేల మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.3.25 కోట్ల భారీ బోనస్ ప్యాకేజీ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. మరో ప్రధాన మెమొరీ చిప్ తయారీ సంస్థ ఎస్కే హైనిక్స్ కూడా గతేడాది తమ కంపెనీకి పెరిగిన డిమాండ్ ఆధారంగా ఉద్యోగులకు బోనస్ ప్రకటించింది.




## సింధు శుభారంభం



భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో శుభారంభం చేసింది. మంగళవారం మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో సింధు 21-17, 21-18తో పుత్రి కుసుమవర్ధనిపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి నుంచి గట్టిపోటీనే ఎదుర్కొంది. తొలి గేమ్‌లో సింధు 4-0తో ఆధిక్యంలో నిలిచినా.. కుసుమవర్ధని పుంజుకుంది. 7-7తో స్కోరు సమం చేసింది. అక్కడ నుంచి సింధు జోరందుకుంది. 15-11తో ఆధిక్యంలో నిలిచిన ఆమె.. అదే ఊపులో గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లోనూ పోరు హోరాహోరీగా జరిగింది. కీలక సమయంలో పాయింట్లు గెలిచి 13-11తో ఆధిక్యంలో నిలిచిన సింధు.. అదే జోరుతో గేమ్‌ను, మ్యాచ్‌ను దక్కించుకుంది.

# మరోసారి అదే జోరు కొనసాగేనా..?

రాజస్థాన్‌తో మ్యాచ్ అంటే సన్‌రైజర్స్ చెలరేగిపోతుంది. గత కొన్ని సీజన్ల గణాంకాలు చూస్తే 'ఆర్ఆర్'పై ఆరెంజ్ ఆర్మీ ఆధిపత్యం ఏంటో తెలుస్తుంది. మైదానం ఏదైనా.. పిచ్ పరిస్థితులు ఏవైనా సన్‌రైజర్స్‌దే పైచేయి. ఇప్పటివరకూ ఐపీఎల్‌లో ఇరు జట్లు 23 మ్యాచ్‌ల్లో తలపడగా సన్‌రైజర్స్ 14 మ్యాచ్‌ల్లో నెగ్గగా.. రాజస్థాన్ 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 2024 సీజన్ నుంచి ఇప్పటివరకూ ఆ జట్టు కూడా ఇవ్వలేకపోయింది. ఒక మ్యాచ్‌లో 57 పరుగుల తేడాతో విజయం సాధించిన సన్‌రైజర్స్.. మరో మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఇక ఆర్ఆర్‌తో జరిగిన మ్యాచ్‌తోనే అరంగేట్రం చేసిన సన్‌రైజర్స్ బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ నాలుగేసి వికెట్ల ప్రదర్శనతో ఎలా చెలరేగారో తెలిసిందే. ప్రఫుల్ హింగే వేసిన తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. మరోసారి





సన్‌రైజర్స్‌పై ఒక్కసారి కూడా గెలిచింది లేదు. ఇక ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు(287)ను హైదరాబాద్.. బెంగళూరుపై నమోదు చేస్తే ఆ తర్వాత రెండో అత్యధిక స్కోరు (286)ను రాజస్థాన్‌పై 2025లో సాధించింది. ఈ మ్యాచ్ ద్వారానే హైదరాబాద్ తరఫున తొలి మ్యాచ్ ఆడిన ఇషాన్ కిషాన్ అద్భుతంగా రాణించి శతకం (106★) నమోదు చేశాడు. ప్రస్తుత సీజన్‌లోనూ దూకుడు మీదున్న అతడు ఆ జట్టుపై మరోసారి చెలరేగాలని అభిమానుల ఆకాంక్ష. ఈ సీజన్‌లో రాజస్థాన్‌తో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సన్‌రైజర్స్ అదరగొట్టింది. ఈ రెండింటిలో ప్రత్యర్థి కనీసం పోటీ ప్రత్యర్థిపై ఈ యువ బౌలర్లు అలాంటి ప్రదర్శనే చేస్తే హైదరాబాద్‌కు తిరుగుండదు. ముందుగా చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ (583 పరుగులు)ని తక్కువ స్కోరుకు కట్టడి చేయడంపై ఫోకస్ పెట్టాలి. యశస్వి జైస్వాల్ (397), ధ్రువ్ జురెల్ (458) నుంచి కూడా ప్రమాదం పొంచి ఉంది. రాజస్థాన్‌తో పోలిస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్ బలంగా ఉంది. అభిషేక్ శర్మ (563 పరుగులు), ట్రావిస్ హెడ్ (393), ఇషాన్ కిషన్ (569), క్లాసెన్ (606) మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ బలమైన బ్యాటింగ్ దళాన్ని కట్టడి చేస్తేనే రాజస్థాన్‌కు విజయవకాశాలు ఉంటాయి.

# అది ఒక తెలివి తక్కువ ప్రశ్న..



ఐపీఎల్ 2026 తొలి క్వాలిఫయర్‌లో గుజరాత్ టైటాన్స్‌ను మట్టికరిపించి ఆర్సీబీ వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌కు గుజరాత్ బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ హాజరయ్యాడు. తుది జట్టులో లేని అతను విలేకరుల సమావేశానికి రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సందర్భంగా అతను కొన్ని కఠినమైన ప్రశ్నలు ఎదుర్కొన్నాడు. బెంగళూరు 254 పరుగుల భారీ స్కోరు చేయడం చూసి గుజరాత్ ఓటమిని అంగీకరించిందా? అని ఓ రిపోర్టర్ అడిగాడు. ఈ ప్రశ్నతో గ్లెన్ ఫిలిప్స్ నివ్వెరపోయాడు. ఇది ఒక తెలివి తక్కువ ప్రశ్న అని పేర్కొంటూ ప్రొఫెషనల్ క్రికెటర్లు ఎవరూ వెనక్కి తగ్గరని, జట్టు విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతారని ఘాటుగా సమాధానం ఇచ్చాడు. ''నిజంగానే ఇది ఒక తెలివి తక్కువ ప్రశ్న. 'మనం ఈ ప్రయత్నాన్ని మధ్యలోనే వదిలేద్దాం' అని అనుకుంటూ ఎవరూ మైదానంలోకి అడుగుపెట్టరు. ప్రొఫెషనల్ క్రికెటర్లుగా మేం అలా ఎందుకు చేస్తాం? అదొక అత్యంత చెత్త ప్రశ్న. మేం మైదానంలోకి దిగి మా శాయశక్తులా పోరాడాము. 250+ పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేస్తున్నప్పుడు ప్రతిదీ మనకు అనుకూలంగా జరగాలి. గెలవాలనే సంకల్పంతోనే మేము బరిలోకి దిగాం. కానీ, అది జరగలేదు'' అని ఫిలిప్స్ పేర్కొన్నాడు. మ్యాచ్‌లో ఆడకపోయినప్పటికీ ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చి మీడియాతో మాట్లాడటం ఇబ్బందిగా అనిపిస్తోందా? అని మరో రిపోర్టర్ అడిగాడు. ''ఫర్వా లేదు. అంతా బాగానే ఉంది. మేమందరం ఒకే జట్టులో సభ్యులం. మీడియా పరంగా మా అందరికీ సమాన బాధ్యతలే ఉంటాయి. ఒక్కోసారి మ్యాచ్‌లో ప్రత్యక్షంగా పాల్గొనని వ్యక్తి బయటినుంచి అందించే సాయం ఆటగాళ్లకు ఎంతో సహాయపడుతుందని నేను భావిస్తాను. ముఖ్యంగా ఎలిమినేటర్ వంటి కీలక మ్యాచ్‌ల సమయంలో ఇది ఉపయోగపడుతుంది. ఆటగాళ్లు పూర్తి ఏకాగ్రతతో ఉండి మనసు సరైన స్థితిలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇప్పటి వరకు మేం చాలా అద్భుతమైన క్రికెట్ ఆడాం. తదుపరి మ్యాచ్‌కు మా కుర్రాళ్లు సిద్ధమవ్వాలి.

# మెద్వెదెవ్‌కు షాక్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీలో సంచలనాలు కొనసాగుతున్నాయి. టోర్నీ తొలి రోజు టేలర్ ఫ్రిట్జ్‌కు భారత సంతతి ఆటగాడు నిశేష్ బసవారెడ్డి షాక్ ఇవ్వగా.. తాజాగా ఆరో సీడ్ డానియల్ మెద్వెదెవ్ (రష్యా)ను ఆడమ్ వాల్టన్ (ఆస్ట్రేలియా) కంగు తినిపించాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో మెద్వెదెవ్ 2-6, 6-1, 1-6, 6-1, 4-6తో వాల్టన్ చేతిలో కంగుతిన్నాడు. వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో ఈ టోర్నీలో ఆడుతున్న వాల్టన్.. ఈ మ్యాచ్‌లో ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. తొలి సెట్‌ను కైవసం చేసుకుని మెద్వెదెవ్‌కు సవాల్ విసిరాడు. కానీ రెండో సెట్లో మెద్వెదెవ్ పుంజుకున్నాడు. ప్రత్యర్థికి ఒకే గేమ్ కోల్పోయి సెట్ గెలిచాడు. తర్వాతి రెండు సెట్లను మెద్వెదెవ్-వాల్టన్ పంచుకోవడంతో అయిదో సెట్ కీలకంగా మారింది. స్కోరు 4-4తో ఉన్న సమయంలో తొమ్మిదో గేమ్‌లో మెద్వెదెవ్ సర్వీస్ బ్రేక్ చేసిన వాల్టన్.. అదే జోరుతో సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. మ్యాచ్‌లో వాల్టన్ 3 ఏస్‌లు, 34 విన్నర్లు కొట్టాడు. 5 డబుల్‌ఫాల్ట్స్, 60 అనవసర తప్పిదాలు చేసిన మెద్వెదెవ్ ఓటమి కొనితెచ్చుకున్నాడు. ఓటమి అనంతరం ఈ రష్యా స్టార్ రాకెట్‌ను విరగొట్టి అసహనాన్ని వ్యక్తం చేశాడు. సిలిచ్ (క్రొయేషియా) 6-7 (4-7), 2-6, 1-6తో కొసుమ్ (ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. ముల్లర్ (ఫ్రాన్స్)తో మ్యాచ్‌లో సిట్సిపాస్ (గ్రీస్) 6-2, 3-0తో ఆధిక్యంలో ఉన్న సమయంలో ప్రత్యర్థి గాయంతో వైదొలిగాడు.



సబలెంకా జోరు: టైటిల్ ఫేవరెట్ అర్యానా సబలెంకా (బెలారస్) తొలి రౌండ్లో 6-4, 6-2తో బౌజాస్ (స్పెయిన్)ను ఓడించింది. డిఫెండింగ్ ఛాంపియన్ కొకో గాఫ్ (అమెరికా) 6-4, 6-0తో టౌన్‌సెండ్ (అమెరికా)పై నెగ్గింది.

# గుజరాత్‌కు భారీ టార్గెట్



గుజరాత్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో ఆర్సీబీ విరుచుకుపడింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 254 స్కోరు చేసింది. రజత్ పాటీదార్ (93★; 33 బంతుల్లో 9 సిక్సులు, 5 ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ (43), కృనాల్ (43), పడిక్కల్ (30), వెంకటేశ్ అయ్యర్ (19), జితేశ్ శర్మ (15★), టిమ్ డేవిడ్ (4) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో రబాడ, హోల్డర్ చెరో రెండు వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ ఒక వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. తొలి ఓవర్‌లో తొలి బంతికే ఫోర్‌తో వెంకటేశ్ అయ్యర్ ఖాతా తెరిచాడు. ఒకే ఓవర్‌లో మూడు ఫోర్లు బాదాడు. రెండో ఓవర్ చివరి బంతికి రబాడ బౌలింగ్‌లో గిల్‌కు చిక్కి పెవిలియన్ బాట పట్టాడు. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను కొనసాగించాడు. 43 పరుగులు సాధించి.. ఐపీఎల్ లో వరుసగా నాలుగు సీజన్లలో 600కుపైగా రన్స్ చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ (43), పాటిదార్ (30)లను హోల్డర్ ఒకే ఓవర్ (9వ)లో ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన కృనాల్, రజత్ పాటీదార్.. ఇద్దరూ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా పాటీదార్.. సిక్సులు, ఫోర్లతో విధ్వంసం సృష్టించాడు. 13.3వ ఓవర్‌లో క్యాచ్ అవుట్ నుంచి బయటపడ్డ అతడు.. మరింత వేగం పెంచాడు. 16వ ఓవర్‌లో రషీద్ ఖాన్ బౌలింగ్‌లో మూడు సిక్సులు బాదాడు. 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సిరాజ్ 19వ ఓవర్‌లో 21, ప్రసిద్ధ్ కృష్ణ 20వ ఓవర్‌లో 19 పరుగులు ఇచ్చారు.

